



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 10, ఆగస్టు, 2025


### ముఖ్యమంత్రి రేవంతన్న పాలన

# రాష్ట్ర ప్రజలకు శ్రీరామ "రక్ష"



ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పనా చౌదరిలి

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సముచితమైన స్థానాన్ని కల్పిస్తూ న్యాయపరమైన సుభిక్ష పాలనను అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పేర్కొన్నారు. అన్నాచెల్లెల సౌబ్రత్వాన్ని చాటి చెప్పేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా మహిళలు జరుపుకుంటున్న రాఖీ పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి శనివారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

2లో



రహదారిపై కురకపోతున్న వాహనాలు





# పూర్తికాని అంతర్గత రహదారులు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన సింగరేణిలో అంతర్గత రహదారులు అసంపూర్తిగా మిగిలిపోవటంతో ఆప్రాంత వాసులకు అవస్థలు తప్పటం లేదు. ఆసంపూర్తి రహదారుల మీద నుండి వాహనాలు వెళ్లితే దానిపై కురకపోతున్నాయి. సింగరేణి గ్రామంలో సంత సమీపంలోని గేటుకారేపల్లి రోడ్డు నుండి పాత సోసైటీ కార్యాలయం వరకుపురాతన కాలం నాటి నుండి గ్రామస్తులు అధికంగా వినియోగిస్తుంటారు. ఆ రహదారిని 400 మీటర్లు ఉండగా దానిలో 200 మీటర్లు వరకు అధికారులు సీసీ రోడ్డు వేసి వదిలివేశారు.

2వ పేజీలో...

## సోదర భావాన్ని పెంపొందించే సంప్రదాయ పండుగ ఈ రాఖీ పండుగ

- రక్షా బంధన్ స్ఫూర్తిగా సమాజంలోని ప్రతి ఆడపడుచుకు రక్షణగా నిలిచేందుకు, ఆమె గౌరవాన్ని కాపాడేందుకు మనందరం సంకల్పిద్దాం
- బిలీఫ్ హాస్పిటల్ అధినేత ప్రముఖ మహిళ పారిశ్రామికవేత్త -మేడెంపూడి రమాజ్యోతి







ఖమ్మం వైద్య విభాగం సూర్య : ఖమ్మం నగరంలోని బిలీవ్ హాస్పిటల్ అధినేత మహిళా పారిశ్రామికవేత్త అవార్డు గ్రహీత రమా జ్యోతి రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా బిజెపి నాయకులు గల్లా సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సంక్రాంతి నాగేశ్వరావు మరియు కాంగ్రెస్ యువజన నాయకులు మహమ్మద్ ఆసిఫ్ కు రాఖీ కట్టారు, ఈ సందర్భంగా రమాజ్యోతి మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పదనాన్ని చాటే ఆత్మీయ పండుగ రాఖీ పౌర్ణమి అని సమాజంలో

2లో



### పల్లె రహదారుల అభివృద్ధిపై

# ప్రత్యేక దృష్టి

- రహదారుల నిర్మాణంతో గ్రామాలను అనుసంధానిస్తున్నాం
- ప్రతి గ్రామానికి పక్కా రహదారుల నిర్మించేదిశగా ప్రణాళిక
- రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 2.50కిలోమీటర్ల నన్యాతండా-బేతంపూడి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)- గ్రామీణ ప్రాంతాలకు రవాణాసౌకర్యం మెరుగుపర్చేందుకు ముమ్మరంగా రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని, రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ప్రేత్యేక దృష్టి సారించి అనతికాలంలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

2లో

## ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి



4లో

## గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



2లో

# ముఖ్యమంత్రి రేవంతన్న పాలన రాష్ట్ర ప్రజలకు శ్రీరామ "రక్ష"

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళ సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మహిళల పట్ల గౌరవాన్ని పెంచడమే కాకుండా మనోధర్యంగా అడుగు ముందుకు వేసి ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి సారధ్యంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అందుకే రాష్ట్రానికి శ్రీరామరక్ష పాలన అందిస్తూ ఆడపడుచులకు పెద్దన్నయ్యల సుస్థిరపాలనను అందిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి మహిళల అభీష్టం మేరకు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతూ మరింతగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళల పక్షాన శుభాకాంక్షలు తెలుపుతూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని కోరారు.

# పూర్తికాని అంతర్గత రహదారులు

మొదటి పేజీ తరువాయి



సింగరేణి ప్రాథమిక పాఠశాల ఎదురుగా సీసీ రోడ్డు కాక పోవటంతో ఆ ప్రాంతంలో బురద మయంగా మారి విద్యార్థులతో పాటు ఆ రహదారి వెంట వెళ్లే వారికి అవస్థలు తప్పటం లేదు. శనివారం ఆ రహదారిమీదిగా దక్షిణ మధ్య రైల్వే ట్రాక్ దిమ్మెల లారీ వెళ్తూ సోసైటీ కార్యాలయం ఎదుట మట్టిలో కురకు పోయింది. బయటకు తీయటం కష్టంగా మారటంతో రైల్వే సిబ్బంది లారీ పై నుండి దిమ్మెలను ప్రత్యేక క్రేన్ ద్వారా క్రిందకు అన్ లోడు చేసి లారీని బయటకు తీశారు. కారేపల్లి మోడల్ స్కూల్ వెళ్ళు రహదారి సైతం అసంపూర్తిగా 50 మీటర్ల రోడ్డు ఆగిపోయి అవస్థల పాలు చేస్తుంది. అలాగని ప్రాథమిక హాస్పటల్ ఎదుర్కొంటా ఉన్న మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా చేయాలని ఆ వీధివాసులందరూ ఎన్నోసార్లు నాట్లు వేసి తమ నిరసనలు తెలియజేశారు. ఆ మట్టి రోడ్లో గుంటలు తీసి ఉర్చలేదు ఆ గుంటల్లో పడ్డ వ్యక్తులు గాయాలపాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతా ఉన్నారు. ఎప్పటికైనా జిల్లా అధికారులు ఈ ప్రాంత వాసులకు సిసి రోడ్లను వేసి వారి బాధలను విముక్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆధికారులు అసంపూర్తిగా మిగిలిగా సీసీ రహదారులను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు.

# సోదర భావాన్ని పెంపొందించే సంప్రదాయ పండుగ ఈ రాఖీ పండుగ

మొదటి పేజీ తరువాయి

స్త్రీ శక్తికి రక్షణగా నిలిచి, వారిని గౌరవించే తత్వాన్ని ఇంటి నుంచి అలవాటు చేసే గొప్ప సాంప్రదాయానికి ప్రతీక రాఖీ పౌర్ణమి. పేగు బంధం పంచుకొని పుట్టిన అక్కాచెల్లెళ్లకే కాదు.. మన జీవితంలో వివిధ సందర్భాల్లో ఎదురయ్యే ప్రతి సోదరికి అండగా నిలవడం మన బాధ్యత , ప్రస్తుత సమాజంలో బంధాలు, బాంధవ్యాలు దూరమవుతున్న నేపథ్యంలో... కేవలం రక్షాబంధన్ వంటి పండగలకే అనుబంధాలను వదిలేయకుండా, చివరి క్షణం వరకు ఒకరు అండగా ఉండాలి కోరారు.

# పాల్వంచలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** మండలం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఆదివాసి సంఘం నాయకులు సోయం, అరేం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలో కుంటి నాగులగూడెం, కొమ్ముగూడెం, కొమరం భీమ్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ, పాత సూరారం గ్రామాలో కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ చేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కొమరం భీం స్ఫూర్తితో ఆదివాసి చట్టాలు హక్కులు జీవన సంస్కృతిసంప్రదాయాలు పరిరక్షించాలని ప్రతి ఒక్కరు కోయ భాష మాట్లాడే విధంగా కృషి చేయాలని కోరారు. ఆదివాసిగూడేలో చైతన్యంతో మన హక్కులు మన జీవో ప్రత్యేక చట్టాల గురించి ప్రతి ఒక్కరు మన భాష మన యాస మన సంస్కృతి చదువు మనకు ఆయుధమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు వాసం రామకృష్ణ, తురసం దసరాజ్, తాటి శేషు, కొండ్రు శ్రీరాములు, బోర్ర సుధాకర్, పద్దం నాగరాజు, కోండ్రు పద్మ, కుంటినాలుగు గూడెం, కొమ్ముగూడెం గ్రామస్తులు, పాత సూరారం పెద్ద మహిళలు, గ్రామస్తులు కొమరం భీం విగ్రహం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి

## ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి







**ఖమ్మం సూర్య బ్యూరో :** సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్‌కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16, 17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి%డ%ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. సమీక్ష లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం కలెక్టరేట్ లో పార్కింగ్ షెడ్ లు సోలార్ ప్యానెళ్లతో నిర్మించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇర్రిగేషన్ భూములు, దేవాదాయ భూముల వివరాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష లో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఏడిఇ కమర్షియల్ నాగమల్లేశ్వర రావు, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



పంచాయతిరాజ్ రోడ్ల శాఖ రూ.1.80కోట్ల నిధులతో మండలంలోని బేతంపూడి నుంచి నల్లవాగు మీదుగా నాన్యతాండా వరకు 2.50కిలోమీటర్ల బిటి రోడ్డు పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రతి గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించి రవాణావ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు గ్రామాలు, పట్టణాలను అనుసంధానించేందుకు నిరంతర కృషి జరుగుతోందని, రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయన్నారు. పంచాయతి రాజ్ శాఖా నుంచి నియోజకవర్గంలో 8.50కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రహదారులతోపాటు ప్రజల కనీస అవసరాలైన విద్యుత్ సౌకర్యం, వైద్యం, డ్రైన్ల, త్రాగునీటి వసతి కల్పించేందుకు చేసిన కృషి ఫలితంగా ఇప్పటివరకు 80శాతం మేర పనులు పూర్తికాగా, కొన్ని గ్రామాల్లో నిర్మాణదశలో ఉన్నాయన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో సమస్యలులేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని, మునుపెన్నడూ లేని అభివృద్ధిని సాధించి చూపెడుతున్నామన్నారు. నిర్మాణ పనుల్లో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని దీనికి అధికారులే బాధ్యత వహించాల్సిఉంటుందని హెచ్చరించారు. శంఖుస్థాపనికు వచ్చిన ఎమ్మెల్యే కూనంనేనిని శాలువా, పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, టి.పాపారావు, ధర్మారావు, మూడు గణేష్, కొమారి కృష్ణ, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు

# అన్నా చెల్లెళ్ళ అనురాగానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

## కూసన వీర భద్రం

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) –** అన్నా చెల్లెళ్ళ అనురాగానికి బంధానికి ప్రతీకైనా రాఖీ పౌర్ణమి సందర్భంగా బాబుక్యాంప్ మాజీ ఎంపీటీసీ, టిబిజికేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం స్వగృహంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనముగా జరుపుకున్నారు. సోదరీమణులు మనవరాళ్ళతో కలసి సంతోషముగా సరదాగా రక్షాబంధము పండుగ జరుపుకున్నారు. తన అక్కాచెల్లెలు మనవరాళ్ళు సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎల్ల కాలం ఉండాలని కూసన వీర భద్రం ఆశీర్వదించారు.





# పోరాట యోధుడు కొమరంభీం

**భీం పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు ఆదివాసీలు ఉద్యమించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఆదివాసీల హక్కుల పోరాట నీదుడు కొమరం భీం అని, ఆదివాసీల సంక్షేమ, వారి అభ్యున్నతికోసం తన తుదిశ్వాసవరకు పోరాడిన యోధుడు భీం అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ, తెలంగాణ గిరిజన సమాఖ్య, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో కొమరంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఆదివాసీల జీవన విధానాన్ని గుర్తించి వారి అభ్యున్నతికోసం పాలకులు కృషి చేయాలనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్య సమితి ఆగష్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. కొమరంభీం, మల్లుదొర, సమ్మక్క, సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజంగం కల్పించిన చట్టాల, ఆదివాసీ హక్కుల అమలుకోసం ప్రాణత్యాగాలు చేశారని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికి ఆదివాసీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. జల్ జంగల్ జమీన్లపై ఆదివాసీలకే సంపూర్ణ హక్కులు ఉన్నాయని, ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ కేంద్రంగా ఆదివాసీ ప్రజలను కూడగట్టి నిజం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ధీరుడు కొమరం భీం అని అయన సేవలను కొనియాడారు. ప్రపంచ వ్యాపితంగా ఆదివాసీలు ఇంకా అన్ని రంగాల్లో వెనుకబడి వున్నారని దీనికి పాలకుల నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ఆదివాసీలు కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. భీం పోరాట స్ఫూర్తిని కొనసాగించి గిరిజన చట్టాల అమలు, పరిరక్షణకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు పల్నాటి ప్రశాంత్, నర్సయ్య, బోయిన విజయ్ కుమార్, షాహీన్, విజయలక్ష్మి, బాణోత్ శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, బాణోత్ చందర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# 14న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 14వ తేదీన కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాకి కార్మికులంతా పెద్ద సంఖ్యలో హాజరై కార్మికుల సమస్యలపై గళం విప్పాలన్నారు. శనివారం ఏరియాలోని జీకే ఓసి లో రజాక్ పర్యటించి కార్మికులను కలిసి మాట్లాడారు. ఐఎన్ టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో కార్మికుల పెండింగ్ సమస్యల సాధన లక్ష్యంగా ఈనెల 14వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమారస్వామి, విప్లవ రెడ్డి,భీముడు, పోశం శ్రీనివాస్, కొమురయ్య, భరత్, సీతారామరాజు, వసంత కుమార్, నాగమోహన్, దుర్గా సింగ్, రవీంద్ర రావు, లక్ష్మణ్ రాజు, రవీందర్, ఎస్ శ్రీనివాస్, రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు





**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రజాపితా బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, పాల్వంచ శాఖ వారు రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రెస్ క్లబ్ కి విచ్చేశారు. రాఖీ పౌర్ణమికి సోదరి సోదరుడు రాఖీని కడతారు ఎందుకనగా ఆపద సమయంలో సోదరికి సోదరుడు రక్షణ కలిగిస్తాడని. సోదరుడి వయసు చాలా తక్కువ ఉన్నప్పుడు లేక సోదరుడు స్టేట్స్ లో ఉన్నప్పుడు తన సోదరికి ఎలా రక్షణ ఇస్తాడు. రక్షణ శాఖ వారు అయితే కేవలం శరీరానికి రక్షణ కల్పిస్తారు మరి ఈ కలికాలంలో మనకు వేటి నుండి అసలైనటువంటి రక్షణ అవసరం. కామ, క్రోధ, లోభ ,మోహ,అహంకారాలు,అనేక చెడు వ్యసనాల నుండి ఆత్మకు రక్షణ కలిగించేవారు కేవలం ఈశ్వరుడు మాత్రమే. మనం ఈశ్వరుని జ్ఞాపకంలో మన మనసుని బంధించుకున్నప్పుడే వీటన్నిటి నుండి రక్షణ దొరుకుతుంది అని బ్రహ్మకుమారీ ప్రశాంతి తెలియపరిచారు. ప్రెస్ క్లబ్ లోని అనేకమంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి రాఖీ పౌర్ణమి సందర్భంగా బ్రహ్మ కుమారీలు చందనం దిద్ది రాఖీ కట్టి మిఠాయిని ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీ ప్రశాంతి, పార్వతీ, సాత్విక ,బ్రహ్మ కుమార్ భానుమూర్తి, సుబ్బారావు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలకేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆదివాసీల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ వారి పోరాట స్ఫూర్తి, పోరాట పటిమను కొనియాడారు. కాకతీయుల పై సమ్మక్క సారలమ్మల వీరోచిత తిరుగుబాటు, ఆంగ్లేయులపై బిర్సా ముండా ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్యపోరాట కార్యాచరణ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనాజిల్లలో అధికారికంగా ఆదివాసీ దినోత్సవం జరిపినందుకు ప్రజాపాలన ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పోడియం బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనెం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తాటి పద్మ, నాగమణి,అనిత, శోభారాణి, కుమారి, రాములమ్మ, ఏఈడబ్ల్యుసిఏ నాయకులు తెల్లం.వెంకటేశ్వర్లు, జెజె రాంబాబు, పెండకట్ల.కృష్ణయ్య, పోలెబోయిన.వెంకటేశ్వర్లు, పిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు పూనెం నర్సయ్య, చుంచు.జగన్, తాటి. తిరుమల్, తాటి.అశోక్, కుంజ.హైమవతి, ఆర్‌టిసి ఆదివాసీ ఉద్యోగులు సూరిబాబు, సారయ్య, చింత.రాములు, శ్రీనివాస్, కొమరం భీం యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )–** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ సభ్యులు సత్తాచాటాలని యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ అన్నారు. మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రెవిన్యూ మంత్రి పొంగులేటి కార్యాలయంలో జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ శనివారం యువజన కాంగ్రెస్ జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఒక సామాన్య కార్యకర్త కూడా ఎన్నికల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే కల్పిస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు కోసం యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ శ్రేణులకు కూడా అవకాశం ఇచ్చేలా పార్టీ నిర్ణయాలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణ మాఫీ, రైతు భరోసా, పేదల ఇంటికి ఉచిత కరెంటు, సన్నబియ్యం పంపిణీ తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి యువత కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సూర్ప తరుణ్ రెడ్డి, యెడారి ప్రదీప్, గుంపుల రవితేజ, జిల్లా జనరల్ సెక్రటరీలు రామ్మూర్తి, మతిన్, పవన్, ప్రణయ్, మరియు యూత్ కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, కార్యకర్తలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ వేడుకలు

**గిరిజనుల అభివృద్ధికై నా వంతు కృషి...**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

**ఎల్‌హెచ్‌పిఎస్ లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వీరబాబు కు ఘన సన్మానం**





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని చుంచుపల్లి గ్రామపంచాయతీ తండాలో జరిగిన ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించి ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలను కలిగి ఉన్న గిరిజనులు వారి ప్రత్యేకతలు చాటుకోవాలని, సాంస్కృతి సంప్రదాయాలను వాటిని భావితరాలకు అందించాలని, భద్రాద్రి జిల్లా కేంద్రంలో గిరిజనుల అభివృద్ధికై నా వంతు కృషి చేస్తూ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సహకారంతో బంజారా భవన్ నిర్మాణానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్ నవీన్ నాయక్ మురళి నాయక్ రాధాకృష్ణ బాబు,కిషన్ నాయక్ ,హూన బాయి, బుజ్జి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్లకు రాఖీ కట్టిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** రాఖీ పండుగ పురస్కరించుకొని శనివారం కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాజీ కౌన్సిలర్లకు రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, యూసఫ్, అంబుల వేణు, ప్రసాద్, తొగరు రాజశేఖర్ మరియు ఖాజా భక్ష్, బాబు జానీ, శామ్మీ, అమన్, షరీఫ్, ఆసిఫ్, హైమద్, మున్ను, షఫీ, కిరణ్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాపురం గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని పాండురంగాపురం గ్రామంలో, బీజేపీ నాయకుడు దాసరి రమేష్ ఆధ్వర్యంలో శనివారం "ఇంటింటికి బీజేపీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడీ గత 11 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ గృహాల గోడలపై వాల్ పోస్టర్లు అతికించారు. అదేవిధంగా, ప్రతి కుటుంబానికి జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భూక్యా సీతారాం నాయక్, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల రమేష్, భూక్యా వెంకట్, డీ. రాజు, మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, నరేష్ ,మల్లం సాగర్ , సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం..

### భారీ ర్యాలీలో పాల్గొన్న ఆదివాసీలు






**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం మండల ఆదివాసీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ఆదివాసీ పోరాట యోధులు సోయంగంగులు, కొమరం భీమ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి ఆదివాసి జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ఆదివాసీ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని హక్కుల పరిరక్షణ దినంగా నిర్వహించాలి

### మాస్ లైన్ జిల్లా నాయకులు అమర్లపూడి రాము




**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని హక్కులు పరిరక్షణ దినంగా నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో మాస్‌లైన్ మండల నాయకులు పండురి వీరబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఒకప్పుడు స్వేచ్ఛగా స్వతంత్రంగా అడవులను అనుభవిస్తూ జీవించిన ఆదివాసీలు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అడవులను ఆక్రమించారని అన్నారు ఈ క్రమంలోని ఆదివాసీలు 75 సార్లు తిరుగుబాట్లు చేసి వారి హక్కులను కాపాడుకున్నారని అన్నారు. ఈ దిశలోనే ఆదివాసీలందరూ ఐక్యంగా ఉండి వారి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మార్కెట్ యార్డ్ నుంచి స్థానిక బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరా సౌర గిరిజల వికాస్ పథకం అమలును వేగవంతం చేయాలి

### ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి

### సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

### గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు

### వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధాల పండుగ రాఖీ





### ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన ఆచారం రాఖీ పూర్ణమి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని, అనుబందాల పండుగగా రాఖీ పండుగను జరుపుకోవడం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బ్రహ్మ కుమారి మటం, భారత జాతీయ మహిళా సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆద్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎమ్మెల్యే నివాసం, శేషగిరిభవన్లో శనివారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేనికి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు బ్రహ్మకుమారి మటం సభ్యులు, మహిళాసమాఖ్య కార్యకర్తలు రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే విశిష్టమైన పండుగ రాఖీ పండుగని అన్నారు. ఈ పండుగకోసం తోబుట్టువులంతా ఏడాదంతా ఎదురుచూస్తుంటారని, వీది నిర్వహణలో ఎంత దూరం ఉన్నప్పటికి కుటుంబ సభ్యులందరిని ఒక్కటి చేసి కుటుంబ బాంధ్యవ్యాంన్ని, బందుత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. రాఖీ పండుగ మన సమాజంలో ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన ఆచారమని, సోదర, సోదరీమణుల బంధాన్ని మాత్రమే కాకుండా పరస్పర గౌరవం, మానవతా భావన, సామాజిక ఐక్యతను బలపరుస్తుందన్నారు. ఈ సాంప్రదాయాన్ని కాపాడుకోవడం, యువతకు అందించడం మనందరి బాధ్యత. సోదరులు సోదరీమణుల రక్షణకే కాక, సమాజం మొత్తానికి రక్షకులుగా నివాలన్నారు. తనకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారి మటం సభ్యులకు, మహిళా సమాఖ్య నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయాల్లో శాస్త్రోక్తంగా హెూమాలు...

### వైభవంగా బాలాజీ కళ్యాణం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం హెూమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా చండీ హెూమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ జరిపించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లెల నరసింహారావు దంపతులు హెూమంలో పాల్గొని ఆవు నెయ్యి సమిధులను సమర్పించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని సుదర్శన హెూమాన్ని జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు హెూమం ప్రాముఖ్యతను వివరిస్తూ ఆవు నెయ్యి సమిధులను సమర్పించారు.



అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని వైభవంగా జరిగింది. కళ్యాణ అనంతరం స్వామివారి పాదాలకు వెండి పుష్పార్చన జరిపించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు కన్యాదాతలు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయాలకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయల మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# కార్పొరేటర్ శరత్‌కు రాఖీ కట్టిన మేయర్



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** ఖమ్మం 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదరులకు రాఖీ కట్టి వారిపై వున్నా సోదర ప్రేమను సోదరీమణులు తెలియజేసే రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం మేయర్ కార్పొరేటర్ శరత్ గృహంకు వచ్చిరాఖీ కట్టి తన సోదర ప్రేమను చాటారు. తన గృహం కు విచ్చేసిన మేయర్ ను శరత్, ఇతర కుటుంబ సభ్యులు సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచడంతో పాటు రాఖీ కట్టిన సోదరి మేయర్ నీరజకు చీర, సారె తో సత్కరించారు. ఈ సందర్భంగా 50 వ డివిజన్ కు చెందిన పలువురు మహిళలు, అభిమానులు హాజరయ్యారు.

# రాఖీ కట్టిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** శనివారం నాడు రాఖి పౌర్ణమి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు కి, వైరా నాయకులు బొర్రా రాజశేఖర్ కి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాఖి కట్టి సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసినరు.

# ఏదులాపురం మున్సిపాలిటీలో రాఖీ సంబురాలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** రక్షాబంధన్ సంబురాలు శనివారం ఆనందోత్సవాలతో జరుపుకున్నారు . అన్నా చెల్లి తమ ముంజేతికి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. సోదర ప్రేమకు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి వేడుకలను ఏదులాపురం మున్సిపాలిటీలో వాడ వాడగా హుషారుగా నిర్వహించారు. విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందించడానికి నిర్వహించిన ఈ వేడుకలు అన్నా చెల్లి నూతన ఉత్తేజాన్ని నింపాయి. సహోదర భావాన్ని పెంపొందించడానికి ఈ వేడుకలను నిర్వహించామని తెలిపారు. పురాణాల కాలం నుండి రక్షాబంధన్ ఉత్సవాలకు మన దేశంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఏ దేశంలోనూ లేని వేడుకలు అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములు నిత్యం రక్షణ కల్పించడానికి, శ్రేయస్సును ఆకాంక్షించడానికి ఉత్సవాలు జరుపుకునే సాంప్రదాయం ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుందని తెలిపారు.అమ్మ పదంలోని 'అ' నాన్న పదంలోని 'న్న' కలిసి అన్నగా తమ సోదరీమణులకు నిత్యం రక్షణ కవచంగా నిలుస్తున్న సాంప్రదాయ సంబంధ బాంధవ్యాలు మన సమాజం విలువను దశదిశలా చాటి చెప్తున్నాయని పేర్కొన్నారు.

# మంత్రి పొంగులేటికి రాఖీ కట్టిన మాజీ జెడ్పీటీసీ బొర్రా ఉమాదేవి




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బొర్రా ఉమాదేవి రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. సోదర భావంతో మంత్రి ఆశీస్సులు తీసుకున్న ఆమె, ఈ సందర్భంగా మంత్రివర్యుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు.

# అన్న చెల్లెలు- అక్కతమ్ముల అనుబంధమే రక్షాబంధన్

### సోదరి భావానికి ప్రతి రూపం చంద్రావతి





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** రాఖీ పౌర్ణమి పండుగను శనివారం మండల వ్యాప్తంగా ఆడపడుచుల సందడితో ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని అమ్మపాలెం,రాజ్యతండా గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు,వైరా నియోజక వర్గం మాజీ ఏం ఎల్ ఏ భానోతు చంద్రావతి రాఖీ పండుగ సందర్భంగా సందడి చేసారు.విశ్వావసు నామ సంవత్సరం శ్రావణ శుద్ధ పౌర్ణమిన మంచి రోజు కావడంతో దీనికి "రక్షాబంధన్" (రాఖీ పౌర్ణమి) గా పిలుస్తారు.ఈ నేపథ్యంలోనే అన్నచెల్లెళ్ళు అక్కతమ్ముడు అనుబంధాన్ని గుర్తుగా పుట్టింటి ఆడపిల్లలు తన సోదరి సోదరుల ఆత్మీయతగా చేతులకు రాఖీ పూలు కట్టి తీపి గుర్తుగా స్వీట్ తినిపిస్తూ సోదరులకు శుభాకాంక్షలు చెబుతారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాలలో పర్యటించిన చంద్రావతి గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వెంపటి నరసింహారావు,రాజ్యత%శీ%డా గ్రామానికి చెందిన మాజీ సర్పంచి మూడు సురేష్ ఇంటి వద్ద అమే కొంత సేపు వున్నారు.అందరికీ సుపరిచిత పరిచయస్తురాలు కావడంతో ఆమె వద్దకు చేరుకున్న గ్రామస్తులకు రాఖీ పూలు కట్టి తన సోదరీ భావాన్ని గుర్తుగా స్వీట్లు తినిపిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక తల్లి కడుపులో పుట్టక పోయిన అంతటి అనుబంధాన్ని పంచుతూ రక్తసంబంధాల చూసుకుంటున్న సోదర సోదరీమణుల ఆత్మీయ అనుబంధాన్ని చాటే ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఆనందోత్సవముగా జరుపుకుంటారన్నారు.పిల్ల పాపలతో అందరు సుఖ: శాంతులగా జీవించాలని,ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడిపంటలు సక్రమంగా పండి రైతు ఆనందంగా వుండాలని కోరారు.ప్రతి ఒక్కరూ సంతోషంగా ఆనందోత్సవముగా జీవించాలని ఆమె ఆకాంక్షిస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామానికి వచ్చిన ఆడబిడ్డ చంద్రావతి పుట్టింటికి వచ్చినట్లు భావించి సాంప్రదాయాన్ని ఆచరిస్తూ ఆమెకు పట్టువస్త్రాలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మనిగ కోటి, వెంపటి సత్యనారాయణ,జడ వేంకటేశ్వర్లు, పుప్పాల బ్రహ్మయ్య, వీరబాబు తదితరులు ఉన్నారు.

# రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపిన బి.జే.పి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** బిజెపి రాష్ట్ర నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణకు వ్యవసాయ శాఖ అధికారి సరిత రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, భారతీయ కుటుంబ విలువలకు, అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల అనురాగ బంధానికి ప్రతీక అయిన రక్షాబంధన వేడుకను ఆనందోత్సాహాల నడుమ జరుపుకుంటున్న అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.గల్లా సత్యనారాయణ కు రాఖీ కట్టిన వారిలో బిలీఫ్ హాస్పిటల్స్ చైర్మన్ మేడం పూడి రమాజ్యోతి, మహిళా మోర్చా మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత, బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, బిజెపి నాయకురాలు ఖమ్మం కంటెస్టెడ్ కార్పొరేటర్ చావా గిరిజాక్షి తదితరులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు

# మా గెలుపులో ఆదివాసీల బిడ్డల పాత్ర కీలకమైనది

### కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్ట.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** శనివారం నాడు ఆదివాసుల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లిలోని కొమరం భీమ్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు పూలమాలలు వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వం ఆదివాసులకి అండగా ఉంటుంది అని ఇందిరమ్మ ఇల్లు విషయంలో కూడా ఆదివాసులకి ప్రత్యేకంగా ఇవ్వటం జరిగింది అని ఆదివాసి బిడ్డలందరికీ తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వము అండగా ఉంటుంది అని సత్తుపల్లి నియోజకవర్గంలో మా గెలుపులో ఆదివాసీలు బిడ్డల పాత్ర కీలకమైనదని మాకు తెలుసు, వారు పెట్టుకున్న నమ్మకానికి తప్పకుండా వారికి అండగా ఉంటాము అని ప్రభుత్వం నుంచి మా నుంచి ఆదివాసి బిడ్డలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెనుబల్లి మండలంలో పర్యటించారు. ఇటీవల వియ్యం బంజర గ్రామానికి చెందిన శ్రీ రాజ సాయి మందిరం కమిటీ చైర్మన్ రిటైర్డ్ సీఐ చెన్నారెడ్డి నరసింహారెడ్డి సతీమణి జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి అకస్మాత్తుగా మృతి చెందింది. మరో నాలుగు రోజుల వ్యవదిలో జన్నారెడ్డి నాగేంద్రమ్మ మృతి చెందారు. మంత్రి పొంగులేటి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, నీటిపారుదల అభివృద్ధి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ లతో కలిసి శనివారం విఎం బంజర్ గ్రామంలోని చెన్నారెడ్డి నివాసంలో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. తాళ్ల పెంట గ్రామంలో ఇటీవల నర్సోత్తమ రెడ్డి భార్య మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి పరామర్శించారు. రాజకీయాలలోకి ప్రవేశించిన సమయంలో తన వెంట జన్నారెడ్డి ప్రయాణించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేసుకున్నారు. జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి మృతి విచారకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, షేక్ కరిముల్లా, గూడూరు మాధవరెడ్డి, మాలోతు రాధాకృష్ణ, బొర్రా కోటేశ్వరావు, మేకతోటి కాంతయ్య, వంగా దామోదర్, పిల్లి నవజీవన్, దొంతు మాధవరావు, కర్రి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు అభివృద్ధి పథంలో సాగాలి

## పెనుబల్లి మండల తహసిల్దార్ సూర్యనారాయణమూర్తి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పెనుబల్లి మండల తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఆదివాసీయులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కొమరం భీమ్ ఉద్యమ స్ఫూర్తిని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తెల్లం సురేష్, పద్దం తిరుపతిరావు, పద్దం శివ, రాస శ్రీను, రాజనేని రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, కందిమల్ల సత్యనారాయణ, ఈడ కమలాకర్, కాకా వెంకటేశ్వర్లు, మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, శీలం వెంకటేష్ రెడ్డి, భూక్య ప్రసాద్, దొంతు మాధవరావు, మల్లెల రాజా, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదివాసి నాయకులు తదితరులు

# స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలక పాత్ర

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

## డిసిసి కార్యాలయంలో క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవ వేడుకలు

## పార్టీ జెండా ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ముంబై సమావేశాల ప్రసంగించిన ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా స్వతంత్ర భారత కోసం ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడటానికి క్విట్ ఇండియా ఉద్యమం ముఖ్య పాత్ర పోషించింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు శ్రేణులతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, స్వతంత్ర భారత కోసం, బ్రిటిష్ పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం దీనిని ఆగస్టు ఉద్యమం అని కూడా అంటారు. క్రిప్స్ మిషన్ విఫలమైంది, 1942 ఆగస్టు 08 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో, గాంధీ చావో బ్రతుకో (డూ ఆర్ డై) కి పిలుపునిచ్చారు.. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారతదేశ నుంచి క్రమబద్ధమైన బ్రిటిష్ ఉపసంహరణ కోరుతూ భారీ నిరసనలు ప్రారంభించింది. యుద్ధంలో మునిగి ఉన్నప్పటికీ దీనిపై చర్యలు తీసుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధంగానే ఉంది గాంధీ ప్రసంగించిన గంటలోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్ని విచారణనేది లేకుండా జైల్లో వేసింది.. ఇలాంటి అనేక ఉద్యమాలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మహాత్మా గాంధీ ని అనుసరించుకు దేశ మొత్తం క్విట్ ఇండియా ఉద్యమాన్ని డూ ఆర్ డై అనే నినాదంతో ప్రారంభించి దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఉద్యమాల ఎందరో ఉద్యమ వీరులు అసువులు బాసారు ఆనాటి ఉద్యమ పట్టిమను ప్రశంసిస్తూ ఈనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం మనం ఈనాడు స్వతంత్ర భారతంలో జీవించటం ఆనాటి ఉద్యమం పటిమేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కమతం రామకృష్ణ, వాసీం, జాకీర్ హుస్సేన్, జాని మియా,పర్వత శ్రీనివాస్, కాళంగి కనకరాజు, గద్దం వెంకటయ్య,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కాశిని శ్రీనివాస్ ,కొలికపొంగు రమేష్, రమణ, చల్లా ప్రతిభారెడ్డి,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, అన్నపూర్ణ, సుకన్య, రమాదేవి, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైరా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





వైరా సూర్య మేజర్ న్యూస్ : జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడెపల్లి కిషోర్ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ వల్ల ఒక సామాన్య కార్యకర్త కూడా ఎన్నికల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే కల్పిస్తుంది అని అన్నారు.ప్రభుత్వ ఏర్పాటు లో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించిందని,కార్యకర్తల కష్టం చాలా ఉంది అని రానున్న రోజుల్లో అందరికీ సముచిత న్యాయం జరిగేలా పార్టీ నిర్ణయాలు ఉంటాయని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా విద్యార్థి నిరుద్యోగులకు అండగా యూత్ కాంగ్రెస్ శ్రేణులు తమ పోరాటం కొనసాగిస్తున్నారు అని అన్నారు, దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది అని యువత మత్తుకు బానిసలు అవుతుందని వారు తెలిపారు, ఇందుకు ప్రధాని నరేంద్ర మోడీ అసమర్థ పాలన కారణం అని వారు పేర్కొన్నారు. ఈ రోజు నుండి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశ్ కి రక్షా రాహుల్ గాంధీ అనే చేపడుతున్నట్లు వారు తెలిపారు కార్యక్రమాన్ని ఈ కార్యక్రమం ద్వారా దేశంలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై యువతలో అవగాహన కల్పిస్తూ నరేంద్ర మోడీ ఓట్లు దోపిడీ ప్రజల ముందు ఉంచుతాం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాప్తాల క్రాంతి కుమార్, వైరా టౌన్ నాయకులు రాచకొండ సాయికుమార్ ,వైరా 1వ వార్డ్ కార్యదర్శి మోరు శ్రీకాంత్,దేవాళ్ళ సాయి, వేముల శ్రీనాథ్ ఎన్ ఎస్ యు ఐ వైరా టౌన్ నాయకులు షేక్ జాన్ పాషా,బాలరాజు,ఆర్శు కోటేశ్వరరావు,బత్తుల సాయి .నోయెల్,చరణ్,తాళ్లూరి మనోహర్,అభి,నితిన్, వినయ్,గోవిందరావు,మహేష్,చిన్ని,వాళ్లపు మహేష్,శ్రీను,త్రివేశ్,ఉదయ్,,రాంకి,గోవిందు, నిఖిల్, టిల్లు,చిన్ని,దుర్గ, భరత్, మహేష్,శ్రీను,ఉప్పి,నవీన్,యాసిన్,నాన్ ,చక్రి,గోపి,అనిల్,లోహిత్,వంశి,చందు,మహేష్ ,మణికంఠ ,శ్రీకాంత్,అక్షయ్ ,బాలు,జస్వంత్, ప్రశాంత్,సందీప్,విక్రమ్,శంకర్ తదితులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే అదివాసీలకు హక్కులకు రక్షణ ఆదివాసీ నాయకులు

## సింగరేణి మండల కేంద్రంలో ఆదివాసీల వారి ర్యాలీ ..

## సింగరేణి మండల కేంద్రంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం..





సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి ఆగస్టు 9) మండల కేంద్రంలో పోరాటాలతో తోనే ఆదివాసీలకు హక్కులకు రక్షణ సాధ్యమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ, తుడుందెబ్బ జిల్లాఅధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కారేపల్లిలో తుడుందెబ్బ జిల్లా నాయకులు కల్తి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కారేపల్లిలో ఆదివాసీలు కొమరం భీం విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సాంప్రదాయ నృత్యాలు, డప్పుల దరువుతో ర్యాలీగా బస్టాండ్ సెంటర్, సినిమాహాల్ సెంటర్ మీదిగా కొమరం భీం సెంటర్‌కు చేరుకుంది. ఈసందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ నేటికి విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి ఆధివాసీలకు అందటం లేదన్నారు. అడవులపై కార్పొరేట్ శక్తుల కన్ను పడిరదని, పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా ఉందని వాటిని రద్దుచేసి అటవీ సంరక్షణ నియమాలు పేరుతో 2023లో కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్ ను సఅప్టిస్తామంటూ మోదీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసాల రాంబాబు, సింగరేణి మండల ప్రధాన కార్యదర్శి యడల్లపల్లి శ్రీనివాస్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు, రాజకీయ జేవీసీ అధ్యక్షులు కుర్సం సత్యనారాయణ, హెల్త్ సెంటర్ ఉద్యోగుల సంఘం నాయకురాలు జ్యోతి, తుడుందెబ్బ నాయకులు ఈసం భాస్కర్, వట్టం నాగేశ్వరరావు, పూనెం శివరాం, తాటి రామారావు, తాటి సరోజిని, ,బర్రా స్వామి, పొడుగు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనసంఘం ఆధ్వర్యంలో....

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఊటవాగు, పాటిమీదిగుంపు గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాలల్లో ఆదివాసీ గిరిజనసంఘం జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు వజ్జా రామారావు, దుగ్గి కృష్ణలు పాల్గని మాట్లాడారు. ఈకార్యక్రమాలలో నాయకులు కరపటి సీతారాములు, గంగరాజు సోమయ్య, ముఖేష్, రవీందర్, చిన్నరామచంద్రయ్య, ఎట్టి రాములు, వీసం కోటేష్, బుర్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలి

## రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంలో యూత్ కాంగ్రెస్ కీలకం

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ పథకాల పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని నాచించారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం హస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి యూత్ కాంగ్రెస్ కీలకంగా పని చేసిందని అన్నారు.ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం ను తిప్పికొట్టాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళ,రేషన్ కారులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎడవల్లి నాగరాజు,మారుతి కోటి, గొలుసు పవన్,లంజపల్లి వీరబాబు,గుండు మహేష్, సాయి నవీన్,కైలాసపు గోపి,షేక్ సొందు,అనంత్ నాగేంద్రబాబు,బచ్చలకూరి ప్రతాప్,అప్పన కార్తీక్, కడియాల సరేష్,కాసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13 వరకు రైతు బీమా నమోదు

### మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** రైతు బీమా నమోదు ఆగస్టు 13వ తేదీ వరకు చేసుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తారీఖు వరకు పాస్ పుస్తకాలు జారి అయిన మండల పరిధిలోని రైతులు, రైతు బీమా నమోదు చేసుకోవచ్చునని ఈ నమోదు వలన రైతు ఏదైనా కారణాల చేత మృతి చెందినట్లయితే ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు బీమా సొమ్ము వర్తిస్తుందని ఆయన తెలియజేశారు. గతంలో పాస్ పుస్తకాలు కలిగి ఉండి 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన రైతులు కూడా రైతు బీమా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. గతంలో నమోదు చేసుకున్న రైతు వివరాలు తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవచ్చునని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రైతు భీమా నమోదుకు కావలసిన ద్రవపత్రములు 1.రైతు ఆధార్ కార్డ్ 2.నామిని ఆధార్ కార్డ్ 3.పట్టాదార్ పాస్ పుస్తకం 4.రైతు బీమా అప్లికేషన్ ఫారం వెంట తెచ్చుకోవాలని ఆయన కోరారు.

# వైరాలో వాడవాడల రాఖీ పౌర్ణమి వేడుకలు





**వైరా సూర్య మేజర్ న్యూస్ :** వైరాలో ప్రతి ఇంట వాడవాడలా రాఖీ పండగ రాఖీ పౌర్ణమి వేడుకలను అన్నదమ్ములు అక్క చెల్లెలు ప్రేమ అనురాగాల మధ్య ఘనంగా జరుపుకున్నారు అన్న చెల్లెళ్ల అనుబంధానికి అక్క తమ్ముళ్ల ఆప్యాయతే రక్షాబంధన్ రక్త బంధానికి రూపం రక్ష ఆత్మీయ బంధానికి ఆధారం రాఖీ ఈ రెండు తో సమ్మిళితమైన తోబుట్టువైన తీయటి జ్ఞాపకం రక్షాబంధన్ ఇంతటి ప్రత్యేకమైన పండుగను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు సుదూర ప్రాంతాల నుంచి అక్క చెల్లెలు బస్సుల్లో వచ్చి తన తన తోబుట్టువులకు రాఖీలు కట్టారు ఒకరినొకరు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని వైరాలో ఏర్పాటు చేసిన రాఖీల కొనుగోలు కేంద్రాలు స్వీట్ షాపులు కళకళలాడాయి శనివారం పండుగ ఉండటంతో యువతులు మహిళలు చిన్నారులు వీటిని కొనుగోలు తీస్తుండటంతో ఆ ప్రాంతాలు సందడిగా మారాయి ఒకప్పుడు రాఖీ పండగ వచ్చిందంటే మహిళలు రాఖీ కొని పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ సోదరులకు పంపించేందుకు సెంటర్లకు వెళ్లడం కవర్లు కొనడం వంటి చేసేవారు అయినా అవి సమయానికి చేరుతాయో లేదో అని సందేహం ఉండేది ఇలాంటి ఇబ్బందులు తీర్చేందుకు కొత్తగా ఆన్లైన్ ద్వారా రాఖీలు పంపించే పద్ధతి అందుబాటులోకి వచ్చింది. చేతులు స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఒక క్లిక్ ద్వారా నిర్ణీత చిరునామాకు చేరిపోతుంది

# ప్రజల వద్దకే ప్రజా పాలన తీసుకొస్తున్న ఎమ్మెల్యే మట్టా

### గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో 4 వ వర్డ్ కాకర్లపల్లి రోడ్, మసీదు రోడ్ ప్రజలతో మమేకమవుతున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో 4 వ వర్డ్ కాకర్లపల్లి రోడ్, మసీదు రోడ్ లో శనివారం ఉదయం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ దంపతులు ప్రజలతో మమేకమవుతు ప్రజల వద్దకే పాలన అనే విధంగా అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులతో కలిసి మార్నింగ్ వాకలో సమస్యలను స్వయంగా తెలుసుకొని అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేనే వారి ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కరించడం పట్ల సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోటల బీసీ రోడ్స్ సైడ్ డ్రాయింగ్స్ పరిశుభ్రత గురించి ఎమ్మెల్యే తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించినారు. ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ మా ఆధ్వర్యంలో తప్పకుండా సత్తుపల్లి మున్సిపాలిటీ మరియు నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కమల్ భాష, గాదే చెన్నారావు,పింగుల శామ్యూల్, సత్తుపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి మున్సిపాలిటీ అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొనడం జరిగింది.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఈ.వి.యంలతో “విద్యార్థుల మాక్ ఎన్నికలు”

### మాక్ పోలింగ్ రాఖీ వేడుకలలో పాల్గొన్న వేల్పుల విజేత, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ




**ఖమ్మం, సూర్య)మేజర్ న్యూస్) :** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించుటకు నిర్వహించిన మాక్ ఎన్నికలకు ముఖ్య అతిధిలుగా వేల్పుల విజేత, జిల్లా మహిళ ప్రాంగనాధికారి,కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, విచ్చేసి స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా క్రిష్ణవేణి లతో పాటు రాఖీ వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థి ఎన్నికలను ప్రారంభించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించి మాక్ ఎన్నికల నిర్వహణ అధికారులను యాజమాన్యాన్ని అభినందించడం జరిగినది. విద్యార్థి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేల్పుల విజేత, జిల్లా మహిళ ప్రాంగనాధికారి మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్‌ను శ్రీనగర్‌లో స్థాపించి నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులకు భారతదేశ ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంత విలువైనదో తెలియజేస్తూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొనుటకు మాక్ ఎన్నికలు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరుస్తూ కొండా శ్రీధర్ రావు విద్యార్థుల పట్ల చూపిస్తున్న ముందు చూపును అభినందిస్తూ విద్యార్థులు ఉన్నత పౌరులుగా భావిభారత నిర్మాతలుగా ఎదుగుతారని కాంక్షిస్తూ పోటిలో ఉన్న విద్యార్థి నాయకులకు అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థి మాక్ ఎన్నికలలో విద్యార్థులకు ఈ.వి.యం లతో ఎన్నికలు నిర్వహించడాన్ని అభినందించారు. కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మంచి అలవాట్లను, క్రమశిక్షణతో కూడిన ప్రజాస్వామిక విలువలను అలవర్చుకొని ఐక్యమత్యంతో ఎదగాలంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు మాక్ ఎన్నికలు నిర్వహించి వారిలోని నాయకత్వ లక్షణాలను వెలికితీస్తూ, వారి శక్తి, సామర్థ్యాలను గుర్తించడం గొప్ప పని అంటూ వీరే రేపటి భారతదేశ పాలకులుగా ఉంటూ దేశాభివృద్ధిలో ఉన్నతమైన పాత్రను పోషిస్తారన్నారు. విద్యార్థి నాయకులుగా పోటీ చేసిన వారందరికి అభినందనలు తెలియజేసారు. మాక్ ఎన్నికలు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్థులకు భారతదేశ ఎన్నికల విధానాలను పరిచయం చేస్తూ వారిలో ఎన్నికల పట్ల అవగాహనను, ప్రత్యక్ష అనుభూతిని కలిగిస్తూ ప్రజాస్వామిక విలువలను నాయకత్వ లక్షణాలను మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందింపజేస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది సమసమాజాన్ని నిర్మించటమే ధ్యేయంగా కృషిచేస్తున్నామని తెలియజేస్తూ ఎన్నికలలో విద్యార్థి నాయకులుగా పోటీలో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. రాఖీ పండుగ సందర్భంగా చిన్నారులు తమ స్నేహితులకు రాఖీలను కట్టి ప్రేమాభిమానాలను పంచుకుంటూ సోదరభావాన్ని పెంపొందించడం సంతోషమంటూ అందరికి రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ కొండా క్రిష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిదశ నుండే పిల్లలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమాజ, దేశాభివృద్ధిలో కీలకమైన వ్యక్తులుగా ఎదగాలని తెలియజేస్తూ అందుకు రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ నాణ్యమైన విద్యతోపాటు విలువలతో కూడిన విద్యకు మంచి వేదికగా ఉంటుందని విద్యార్థుల బంగారు భవిష్యత్తే ధ్యేయంగా పనిచేస్తుందని తెలియజేస్తూ విజేతలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థి మాక్ ఎన్నికలలో స్కూల్ విద్యార్థి నాయకులుగా ఎస్.పి.యల్., డి.యస్.పి.యల్. క్లాసు వారిగా సి.పి.యల్. విద్యార్థులు ఎన్నిక కావడం జరిగినది. స్కూల్ విద్యార్థులు విద్యార్థి మాక్ ఎన్నికల గురించి మాట్లాడుతూ ఈ మాక్ ఎన్నికల ప్రక్రియ జాతీయ ఎన్నికల విధానాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడిరదని మాలో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా చేసినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్ లో ఆనందోత్సవాల మధ్య రక్షా బంధన్ వేడుకలు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** ఖమ్మం నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శరణాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శరణాలయంలో ఉన్నటు వంటి 147 మంది గుర్తు తెలియని మతిస్థిమితం లేని వారికి కాళ్లు లేని వారికి మాటలు రాని వారికి అనేకరకాల ఏ దిక్కులేని దివ్యాంగులకు ఆశ్రమంలో ఉన్నటువంటి మహిళలే అక్క చెల్లెలుగా అన్నదమ్ములకు రాఖీలు కట్టినట్టుగా సాంప్రదాయ బద్ధంగా బొట్టు రాఖి స్వీట్ తినిపించడంతో ఆ దిక్కులేని దివ్యాంగుల ముఖాల్లో ఆనంద భాష్పాలు వచ్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ డాక్టర్ లు బొల్లికొండ శ్రీనివాసరావు సతీమణి డాక్టర్ శ్రీదేవి ముఖ్య అతిథులుగా విచ్చేసి దిక్కులేని దివ్యాంగులకు రాఖీలు కట్టి వారి ప్రేమా అభిమానాన్ని రక్త బంధం కన్నా పేగు బంధం కన్నా నిజమైన తోబుట్టువుల బంధం కన్నా దిక్కులేని వారికి సేవ చేస్తే ఆ దేవుడికి సేవ చేసినట్టుగాఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజమంతా ఇలాంటి వారికి అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నం ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాస రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు రెడ్ క్రాస్ సొసైటీ మల్టీ సర్వీస్




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధులకు రెడ్ క్రాస్ సొసైటీ మల్టీ సర్వీస్ ఆధ్వర్యంలో సేవలు అందించనున్నాయని సొసైటీ చైర్మన్ వెలిగేటి చంద్రమోహన్ తెలిపారు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జీవనోపాధి లేకుండా ఉన్న వృద్ధులకు, ఒంటరి వృద్ధులకు, రెడ్ క్రాస్ సెంటర్ లో సభ్యుడిగా చేర్చుకుంటామని పేర్కొన్నారు. ఈ సొసైటీలో లైబ్రరీ, టీవీ, ఇంటర్ నెట్, ఆటలకు కేరం బోర్డు, వ్యాయామాలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. మొదటగా వచ్చిన 50 మందికి ఈ సౌకర్యం వర్తిస్తుందనిసొసైటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ రావు, కమిటీ సభ్యులు మూలగండ్ల శ్రీహరి, నరసయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రాఘవయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం











**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**

**పోలీస్ అధికారులు, ఆదివాసీ నాయకులు, స్థానికులతో భారీ ర్యాలీ నిర్వహణ**

**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసి జిల్లాగా పేరొందిన భద్రాద్రి జిల్లాలో నివసించే ఆదివాసి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు ప్రజలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం క్లబ్లో లో ఆదివాసీ నాయకులు ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల కోసం ప్రభుత్వం తరపున జిల్లా పోలీస్ శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజలకు విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. చర్ల మండలంలోని చెన్నాపురం, పూసుగుప్ప సరిహద్దు గ్రామాల్లో సుమారుగా రూ 2 కోట్ల వ్యయంతో రెండు మొబైల్ హాస్పటల్ లను, దుమ్ముగూడెంలో రూ 2 కోట్ల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను, పూసగుప్ప నుండి చత్తీస్గడ్ సరిహద్దు వరకు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డును సుమారుగా రూ 3కోట్లతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ సహకారంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ సంవత్సర కాలంలో సుమారుగా 300 మందికి పైగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అండగా ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లాలోని ఆదివాసీ కుటుంబాల నుండి ఉద్యోగాలలో, చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఈ సందర్భంగా సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది,ఆదీవాసీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్












**ఖమ్మం సూర్య బ్యూరో :** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని,ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ హారిక



**ఖమ్మం, ఆగష్టు 09 :** శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో మెరిసింది. రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు. ప్రతి సంవత్సరం ఈ పవిత్రమైన రాఖీ రోజున సోదరి తన ప్రేమతో రాఖీ కట్టడం మనసుకు అపారమైన ఆనందాన్ని ఇస్తుందని,వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను, మన రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ జీవితం సంతోషాలతో నిండిపోవాలని, వారు ఆర్థికంగా మరింత బలపడాలని మనసారా ప్రార్థిస్తూ అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు..

# సోదర భావంతో మంత్రికి రాఖీలు





**ఖమ్మం :** శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో మెరిసింది. వివిధ హోదాల్లో ఉన్న మహిళలు, గృహిణులు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సోదర భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు అందించారు. “మీరు మా సోదరుడు మాత్రమే కాదు%ొ% మా కుటుంబానికి అండ” అని పలువురు మహిళలు హృదయపూర్వకంగా పేర్కొన్నారు. మంత్రి కూడా స్నేహపూర్వకంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో శు భకార్యక్రమాలకు హాజరైన మంత్రి, అక్కడ కూడా మహిళల నుంచి రాఖీలు కట్టించుకున్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :** సోదరీసోదరుల ఆప్యాయతకు ప్రతీకైన రాఖీ పౌర్ణమిని శనివారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నారులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. దూర ప్రాంతాల నుంచి సోదరీమణులు గ్రామాలకు రావడంతో కోలాహలం నెలకొంది. దీంతో ఖమ్మం బస్టాండ్ సెంటర్ లోని, స్వీట్ షాపులు, వివిధ దుకాణాలు రద్దీగా మారాయి.

# అక్కతమ్ముడు,అన్నా చెల్లెలు అనురాగాలకు గుర్తు రాఖీ పండుగ

**తమ్ముడుకి రాఖీ కట్టి సంతోషాన్ని పొందిన అక్క**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** అన్నా తమ్ముడికి,అక్క చెల్లెలు కట్టే ప్రేమ అనురాగాలకు గుర్తు గా కట్టేది రాఖీ రక్షణ బంధం. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అక్క చెల్లెలు అన్న తమ్ముళ్ల మధ్య మరింత బలపరిచే విధంగా రాఖీ పండగ జరుపుకుంటారు.పండగ వలన పలు రాఖీ దుకాణాల్లో సందడి నెలకొంది. మండల పరిధిలోని కోరట్లగూడెంలో గ్రామంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు గృహంలో అక్క వడ్లముడి నాగమణి రాఖీ కట్టి ఆశీర్వదించారు.ఆయుష్షు ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.రాఖీ పండగ అన్నదమ్ములు,అక్క చెల్లెల్లు మధ్య జరుపుకునే మహోత్తరమైన పండుగ రాఖీ.

# దళారుల చేతిలో యూరియా



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గల గ్రామాల్లో ఒక వైపు వర్షాలు లేక ఆందోళన చెందుతున్న రైతులు మరోవైపు యూరియా బస్తాలు అందక నానా తండాలు పడుతున్నారు సహకార సంఘాల్లో రైతులకు సరిపోయన్ని యూరియా బస్తాలు లేకపోవడంతో ప్రైవేటు వ్యాపారుల వద్ద కొనాల్సి వస్తుంది కొందరు దళారులు యూరియా ఇతర ఎరువులను అధిక ధరలకు అమ్ముకుంటున్నారు ఒక్క యూరియా బస్తాకు 30 నుంచి 50 రూపాయల వరకు అధికంగా వసూలు చేస్తున్నారు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని మండల ప్రజలు అంటున్నారు

# పౌర్ణమి రోజు "పుట్టింటికి వచ్చి... పుట్టెడు దుఃఖం మిగిల్చి"

### పండగ పూట"కలకూడిమ"లో విషాదం

### రాఖీ కడుతూ గుండెపోటుతో మృతి చెందిన మహిళ



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :** పౌర్ణమి రోజు కన్నతల్లి లాంటి పుట్టినఊరు వచ్చి,చిన్ననాటి బంధుమిత్రులను కలుసుకొని స్వర్గం లాంటి పుట్టిన ఇంట్లో రక్షగా ఉండు అన్నా అంటూ రాఖీ కడుతూ ఓ మహిళా తనువు చాలించిన ఘటన మండల పరిధిలోని కలకూడిమ గ్రామంలో చోటుచేసుకుంది.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మధిర మండలానికి చెందిన ఆత్కూరు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బి(45) రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నదమ్ములకు రాఖీ కట్టడానికి తన పుట్టిన ఊరు అయినా తల్లాడ మండలంలోని కలకూడిమా గ్రామానికి తన మనవరాలు తీసుకొని శనివారం ఉదయం చేరుకుంది.పుట్టి పెరిగిన ఊర్లో తన తోబుట్టువులను చూసుకుని, బంధుమిత్రుల మధ్య ఆనందంగా గడుపుతూ అన్నకు రాఖీ కడుతూ గుండెపోటుతో పుట్టినింటిలోనే ప్రాణం విడిచిందని బంధువులు తెలిపారు.పౌర్ణమి రోజు పండగ పూట పుట్టింటికి వచ్చి ఇంటి ఆడపడుచు కళ్ళ ముందు ప్రాణాలు వదలడంతో పుట్టింటి వారి రోదనలు మిన్నంటాయి.మృతురాలికి ఇద్దరు కుమారులు.మృతురాలి దేహాన్ని తన మెట్టినిల్లు అయినా మధిర మండలం,ఆత్కూరుకు తరలించారు.

# ఆదివాసి గిరిజన హక్కులకై పోరాడుదాం...

### ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై దాడులు నిలిపివేయాలి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి ( కారేపల్లి ఆగష్టు 9) సింగరేణి మండల కేంద్రంలోని సమావేశంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఆలయం గురువయ్య ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగ శనివారం సింగరేణి మండలం పేరేపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజన ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి ఘనంగా ఆదివాసి దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫారం రాష్ట్ర నాయకులు అలం గురవయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న ఆదివాసి గిరిజన పేద ప్రజల జీవన విధానం అభివృద్ధి అక్షరాస్యత వెనుకబాడుతడం అభివృద్ధికి ఆమడ దూరం ఉందని ముఖ్యంగా ఆదివాసి గిరిజన పోరాటాలు సమ్మక్క సారక్క వర్లి తే బాగా అల్లూరి ఆదిలాబాద్ గోండు వీరుడు కొమరం భీమ్ జంగిల్ జమీల్ పేరుతో సాగించిన పోరాటాలు శ్రీకాకుళం తెలంగాణ నక్సల్ బరి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల మూలంగా వేలాదిమంది అమరులైన త్యాగాల మూలంగా సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ పిసా 2006 అటవీకుల చట్టం ఫిఫ్త్ సిక్స్త్ షెడ్యూల్ చట్టాలను సాధించుకోవడం జరిగిందని కేంద్రంలో రాష్ట్రంలో కొనసాగుతున్న పాలకవర్గాల ద్వంద వైఖరి విధానాల మూలంగా కొత్త కొత్త చట్టాలను తీసుకువచ్చి 2022 నూతన అటవీ సౌరక్షణ నియమావళి పేరుతో లక్షలాదిమంది అమాయక ఆదివాసి గిరిజనులను అడవి నుండి గెంటివేస్తున్నారని హరితహారం పేరుతో అనేకమంది గిరిజనులను అడవికి దూరం చేశారని ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి గ్రామాలపై దాడులు కొనసాగిస్తూ వందలాదిమంది అమాయక ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేశారని వెంటనే ఆపరేషన్ కగారును నిలిపివేసి సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని లేనియెడల ఆదివాసి ప్రజానీకాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని దీనికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఆదివాసి ప్రధానికం ఐక్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అలం చంద్రయ్య వెంకన్న లక్ష్మయ్య శేఖర్ సుగుణ కోటమ్మ నిరోష మంగమ్మ స్వరూప నాగేశ్వరరావు రాంబాబు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో పార్టీ నిర్మాణం కమిటీలు, బీసీల రిజర్వేషన్ ల అమలు, ఉద్యమకారులకి ఇచ్చిన హామీలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు, జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ లు మాట్లాడుతూ.. గ్రామాల్లో విస్తృతంగా పార్టీ సభ్యత్వాలను నమోదు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని పిలుపునిచ్చారు. బోనకల్ లో శాతవాహన నిలుపుదలకు తమ పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రభుత్వానికి వినతులు అందించామన్నారు. యూరియా కొరత లేదని ఆ శాఖ మంత్రి చెబుతూనే అధికారులు కృత్రిమ కొరత సృష్టిస్తు న్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చినట్లుగానే, ఇంటి నిర్మాణాలకు ఆర్థిక సాయం కూడా తన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం నేతృత్వంలో సాధించు కుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు శరవేగంతో దూసుకు వెళ్తున్నాయన్నారు. త్వరలో జిల్లా స్థాయిలో టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిరునోముల గ్రామానికి చెందిన పూల వ్యాపారి రేగళ్ల వీరయ్యను పరామర్శించారు. ఈ ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బట్టు రాజేందర్ నాయక్, మండల అధ్యక్షులు బీరెల్లి వాసు, మండల కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాసరావు, ఆ పార్టీ మండల నాయకులు గూడా రంగయ్య శాస్త్రి, బీరెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల పరిరక్షణకై ఉద్దిమిద్దాం

### మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపి ఆగడాలను వ్యతిరేకిద్దాం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** ఆదివాసీలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం దాడులు జరుపుతూ అడవుల నుంచి గిరిజనుల తరిమి వేయడం జరుగుతుందని దీని వ్యతిరేకంగా ప్రజల పోరాల్సిన అవసరం ఉందని అదేవిధంగా ఆదివాసి గిరిజనుల వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సదస్సుకు మాస్ లేని పార్టీ డివిజన్ సెక్రటేరియట్ సభ్యులు అమర్లపూడి శరత్ అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆదివాసి దినోత్సవాన్ని నేడు ప్రజాస్వామ్యవాదులు ఆదివాసీలందరూ హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఒకప్పుడు స్వతంత్రంగా స్వేచ్ఛగా అడవులను అనుభవిస్తూ జీవించిన ఆదివాసి ప్రజలు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల భారతదేశం ఆక్రమించి అడవులను వసుపరుచుకో జూసినప్పుడు 75సార్లు తిరుగుబాట్లు చేశారని ఒక మేరకు హక్కులను కాపాడుకున్నారని వారు అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఆదివాసి గిరిజనులు అభివృద్ధికి రక్షణకు భారత ప్రభుత్వం యొక్క పథకాలు ప్రణాళికలు రూపొందించామని వారి రక్షణ కోసం రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్ పొందుపరిచామని కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నాము అని గొప్పగా చెప్పుకుంటున్నారని కానీ ఆదివాసి గిరిజనుల బ్రతుకు నేటికీ అన్ని రంగాలలో ముఖ్యంగా విద్యా వైద్యం ఉద్యోగం ఉపాధి రంగాలలో సామాజికంగా సాంస్కృతికంగా అత్యంత వెనకబాడీ ఉన్నదని వారు అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం మరీ వేగవంతంగా ఆదివాసి గిరిజనకు వ్యతిరేక విధానంలో అవలంబిస్తూ ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చాలని పసిస్ట్ రాజ్య స్థాపన కోసం ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలను అవలంబిస్తున్నదని గిరిజన అభివృద్ధికి నిధులు తగ్గిస్తున్నారని అణచివేత విధానాలు అవలంబిస్తున్నారని, గిరిజన ప్రాంతాలలో హిందూ మతోన్మాద భావజానాన్ని పెంచి పోషిస్తున్నారని వారు అన్నారు. రాష్ట్ర లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక వాగ్దానాలు చేసే అధికారం చేపట్టిన గత కేసీఆర్ నాయకత్వంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆదివాసి గిరిజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని సాగులో ఉన్న పోడు భూములు లన్నిటికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించలేదని గిరిజనుల ప్రయోజనాల కోసం తీసుకువచ్చిన పిసా చట్టం 1/70 రెగ్యులేషన్ గిరి గిలాని కమిషన్ల సూచనలు పక్కన పెట్టారని ఏజెన్సీ అభివృద్ధి పేరట చట్ట విరుద్ధంగా ఇసుక నీరు అటు వనరులు వల్ల కొడుతున్నారని ఐటిడీఏలు విజ్ఞప్తులు తీసుకునే కేంద్రాలుగానే మారే తప్ప సమస్యలు పరిష్కరించే కార్యాలయాలు లేకపోవడం అన్యాయమని వారు అన్నారు. రాజ్యాంగ విరుద్ధ ప్రజాస్వామ్య విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పోకడలున్న పరిస్థితులలో పెట్టుబడిదారీ దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం ఆదివాసి గిరిజనుల ప్రయోజనాలను పణంగా పెట్టి అన్యాయం చేస్తున్న పరిస్థితులలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజనులందరూ సంఘటితంగా చైతన్యంతో పాలకుల ఆదివాసి గిరిజన వ్యతిరేక విధానాలను నిరసించాలని ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన ప్రజాస్వామ్కి హక్కులు కల్పించాలని ఆదివాసి చట్టాలను సమగ్రంగా అమలు చేయాలని విద్యా వైద్యం ఉపాధి ఉద్యోగాలు కల్పించాలని సామాజిక సంస్కృతికి అభివృద్ధికి కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటినేని శ్రీనివాసరావు, పార్టీ జిల్లా నాయకులకు గంట శ్రీను మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల్ నాయకులు కొరస వెంకటేష్,, దుంప రాఘవులు, ఆదాం సాహెబ్, మారుతి శ్రీను, పుచ్చ కృష్ణవేణి, కృష్ణ, పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి సంగం అరుణ్ కుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై పోరాడుదాం : ఎన్ వి రాకేష్

### ఈ నెల ఆగస్టు 11న రాష్ట్రవ్యాప్తంగా పి వై ఎల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి మండల కేంద్రం నుండి రాబోయే కాలంలో గంజాయి పైన పోరాటాలు చేర్చమని తెలిపారు.యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై ఆగస్టు 11న ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో జరిగే బైక్ ర్యాలీలను జయప్రదం చేయాలని పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ యువతకు పిలుపునిచ్చారు.లికారేపల్లి నుండి ఒక ప్రకటన విడుదల చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చెడు వ్యసనాలు డ్రగ్స్ గంజాయి మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను కుటుంబాలను కోల్పోతున్నారని ప్రభుత్వం పట్టీ పట్టనట్టుగా ఉంటుందని వారన్నారు.గంజాయి, డ్రగ్స్, మద్యం గ్రామీణ, పట్టణప్రాంతంలో ఏరులై పారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి మత్తులో పడి యువత అత్యాచారాలకు దొంగతనాలకు ఒడిగడుతున్నారు. డ్రగ్స్ గంజాయి మద్యం మత్తు పదార్థాలకు బానిస అవుతున్న యువతను కాపాడాలని వారన్నారు. యువతలో చైతన్యం నింపుతూ డ్రగ్స్ గంజాయి కొకైన్ గుట్కాలు మద్యం వంటి మత్తు పదార్థాల నిర్మూలనకై ఆగస్టు 11న జిల్లాలలో జరిగే బైక్ ర్యాలీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధు ఆశీస్సులు





**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం, ఖమ్మం కార్పొరేషన్‌లో పలు వివాహ వేడుకలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంఎల్సీ తాతా మధుసూదన్ శనివారం సాయంత్రం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా ఖమ్మం కార్పొరేషన్ మోతీ నగర్ వాస్తవ్యులు నల్లమల శ్రీనివాసరావు-పార్వతి ల కుమారుడు మేఘనాథ్ చౌదరి వివాహం మద్దినేని రమేష్ బాబు-మంగతాయి ల కుమార్తె సింధుతో శుక్రవారం రాత్రి ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నందు జరిగింది ఈ సందర్భంగా నామ శనివారం సాయంత్రం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆ తర్వాత ఖమ్మం పట్టణం విజయనగర్ కాలనీ వాస్తవ్యులు పగడాల చంద్రయ్య యాదవ్-నాగమణి ల కుమారుడు పగడాల రవి వివాహం మహబూబాబాద్ జిల్లా, ఇనగుర్తి వాస్తవ్యులు నిమ్మల వెంకన్న యాదవ్-యాకలక్ష్మిల కుమార్తె నవ్యతో ఖమ్మం బైపాస్ రోడ్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైభవంగా జరగగా ఈ వివాహా వేడుకలో నామ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముదిగొండ, వనం కృష్ణాపురం వాస్తవ్యులు బత్తుల బసవపున్నయ్య కుమార్తె సుప్రజ వివాహం శశితేజతో జూబ్లీపురలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరగగా ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పిల్ల పాపలతో ఆనందంగా జీవించాలని మాజీ ఎంపీ నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అర్జేసి కృష్ణ, కనకమేడల సత్యనారాయణ, పోట్ల ప్రసాద్, నంబూరి సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, కొండబాల వెంకన్న తదితర నాయకులతో పాటు బిఆర్ఎస్ యువత రేగళ్ల కృష్ణప్రసాద్ (కేపీ), షారుక్ పాల్గొన్నారు

# దొంగలకోటయ్యమృతి ప్రజా ఉద్యమానికి తీరని నష్టం

## సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సంతాపం



**వైరా సూర్య మేజన్ న్యూస్ :** సిపిఐ(ఎం) ఖానాపురం హవేలీ సీనియర్ నాయకులు, ఆ ప్రాంత ప్రజా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ దొంగల కోటయ్య మృతికి పార్టీ వైరా డివిజన్ కమిటీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఖానాపురం హవేలీ ప్రాంతంలో పార్టీ విస్తరణకు, పేద ప్రజలకు అండగా నిలబడి, ఇళ్ల స్థలాల ఉద్యమంలో దొంగల కోటయ్య కీలక పాత్ర పోషించారని, ఆ ఉద్యమంలో జైలు జీవితం కూడా గడిపారని గుర్తు చేశారు. వరంగల్ సెంట్రల్ జైలులో 20 రోజులపాటు తనతో కలిసి జైలు జీవితం గడిపిన విషయాన్ని భూక్యా వీరభద్రం స్మరించుకున్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన దొంగల కోటయ్య, హవేలీలో పార్టీ బలోపేతానికి అపారమైన సేవలందించారని వీరభద్రం తెలిపారు. ఆయన కుటుంబం ఆనాటి నుంచి నేటి వరకు పార్టీ కోసం పనిచేస్తున్నారని, తన తనయుడు దొంగల తిరుమలరావు హవేలీ పార్టీ కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. దొంగల కోటయ్య మరణం ప్రజా ఉద్యమానికి, పేద ప్రజలకు తీరని నష్టం అని భూక్యా వీరభద్రం పేర్కొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి












**ఖమ్మం సూర్య బ్యూరో :** శనివారం రోజంతా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పలు వివాహాలు, నిశ్చితార్థాలు, పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్‌లోని ఎస్‌వీఎస్ ఫంక్షన్ హాల్‌లో నేలకొండపల్లి చెరువుమాధారం గ్రామానికి చెందిన ఈవూరి రామిరెడ్డి కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వదించారు. ఏదులాపురం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తిరుమలాయపాలెం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన నంద్యాల శ్యామసుందర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరయ్యారు. ఖమ్మం సూర్యతేజ ప్రైమ్ హొటల్‌లో సాంబశివ రెడ్డి మనుమడు నిశ్చితార్థం, గోపాలపురం గ్రామంలో బాణోత్ వెంకన్న కుమార్తె వివాహం, రఘునాథపాలెం వి. వెంకటాయపాలెంలో ఇటీవల వివాహం అయిన ధరావత్ శంకర్ నాయక్ కుమార్తె దంపతులను ఆశీర్వదించారు. పెనుబల్లి మండలంలో జన్నారెడ్డి నర్సింహారెడ్డి భార్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, దమ్మపేట మందాలపల్లిలో సాయిల నర్సింహారావు తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే మండలంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో జెట్టి బాబూరావు కుమారుని వివాహానికి హాజరయ్యారు. పాల్వంచ ప్రశాంత్ కాలనీలో తుమ్మల శివారెడ్డి కుమారుని వివాహం, సీతారాంపట్నంలో మేదరమెట్ల వెంకటేశ్వర్లు మృతి పట్ల పరామర్శించారు. లక్ష్మీదేవిపల్లి లోతువాగులో అనారోగ్యంతో ఉన్న తూము చౌదరిని పరామర్శించారు. చుంచుపల్లి విద్యానగర్ కాలనీలో కోనేరు చిన్ని మేనత్త మృతి పట్ల సంతాపం తెలిపారు. వైరా శబరి గార్డెన్స్‌లో చావా శ్రీనివాసరావు కుమారుని వివాహ రిసెప్షన్, ఖమ్మం లక్ష్మీ గార్డెన్స్‌లో మూలగండ్ల రమేష్ కుమార్తె వివాహం, స్వర్ణభారతి కళ్యాణమండపంలో బత్తుల బసవయ్య కుమార్తె వివాహ విందులో పాల్గొన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా పర్యటించి పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ వేడుకలు







**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం దగ్గర నుండి గిరిజన భవనం వరకు బంజారా సాంప్రదాయాలతో , డిజె సౌండ్ తో , బంజారా నృత్య ప్రదర్శన చేసుకుంటూ భారీ ర్యాలీని నిర్వహించారు . గిరిజన భవనంలో ఐటీడీఏ ఏర్పాటు చేసిన సభలో డిడి విజయలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సేవాలాల్ సేన జాతీయ నాయకులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పాలకుల తీరు ఉందని దీనికి రేవంత్ సర్కారే నిదర్శనం అన్నారు . తెల్ల వెంకట్రావు సుప్రీం కోర్టులో కేసు వేయించారని , లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అడ్డుపడుతూ అలాగే పోడు భూమి పట్టాలు ఇవ్వకుండా మైదానం ప్రాంతంలో గిరిజనులకు ఐటీడీఏలు ఏర్పాటు చేయకుండా , తమ పంచాయతీ ఎన్నికలు జరపకుండా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి , గిరిజన సమైక్య అధ్యక్షులు ఏ రామ్మూర్తి , ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బిక్షపతి రాథోడ్ , టిటిఎఫ్ అధ్యక్షులు మంగ్య నాయక్ , శోభన్ నాయక్ , రాంబాబు నాయక్ , హరి నాయక్ , జగన్ , బోడ రమేష్ , కిషన్ నాయక్ , రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

### ఆదివాసీల సమస్యలు తక్షణమే రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలి

### ఆదివాసీ దినోత్సవంలో జిల్లా జేఏసి నేత పెండెకట్ల యాకయ్య దొర




**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్) -** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కొత్తబస్టాండ్‌లో శనివారం ఉదయం ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కొమరంభీమ్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసీ జేఏసి జిల్లా నేత, మంత్రి సీతక్క ముఖ్యఅనుచరుడు పెండెకట్ల యాకయ్య దొర, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసం నరసింహారావులు మాట్లాడుతూ ప్రపంచంలోని ఆదివాసుల పరిస్థితి నేడు దుర్భరంగా ఉందనీ, పూర్తిగా విద్య, వైద్యసదుపాయం అందుబాటులో లేక ఎంతోమంది ఆదివాసులు నిరాశ్రయులు అవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా ఆదివాసుల బ్రతుకులు మారట్లేదని ఆదివాసీల ఓట్లు కావాలి కానీ తమ సమస్యలు మాత్రం ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. ఆదివాసీలకు విద్యా, వైద్యంతో పాటు రహదారి సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆదివాసీల ప్రధాన సమస్యలైన పోడుభూముల సమస్య, కొమరంభీమ్ పెద్దవిగ్రహం ఏర్పాటు, కొమరంభీమ్ మ్యూజియం, గ్రంథాలయం, ఐఏఎస్, ఐపీఎస్ చదువుల కోసం జిల్లా కేంద్రాలలో స్టడీసెంటర్లను తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా విద్యా, వైద్యం అందుబాటులో లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఎంతోమంది మృత్యువాత పడుతున్నారనీ, చదువుకునే ఆర్థిక స్తోమతలేక చదువుకోలేని పరిస్థితిలో చదువు నిష్పత్తి పడిపోతున్నదనీ వైద్యం అందని పరిస్థితిలో గర్భిణీ స్త్రీలకు కూడా ఎటువంటి రహదారి సౌకర్యంలేక చప్టలలో తీసుకొని కాదే కట్టుకొనిపోతున్నారనీ ఆవేదన వెళ్లగక్కారు. ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లో సరైన అంబులెన్స్ సదుపాయాలు కూడా అందుబాటులో లేవనీ వర్షాకాలంలో సరైనబ్రిడ్జి మార్గంలేక రాకపోకలు కూడా ఇబ్బందికి గురవుతున్నారన్నారు. ముఖ్యంగా ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడుభూములు 2005కి ముందు సాగుచేసుకుంటున్న పోడు భూములను కూడా ఫారెస్ట్ అధికారులు లాక్కొని ట్రెన్చ్ కొట్టి ఆదివాసులకు భూములు మీద హక్కులేకుండా చేస్తున్నారనీ కావున పోడుమీద ఆధారపడిన ఆదివాసులకి మనిషికి 5ఎకరాలు ఏర్పాటుచేసేలా ఫారెస్ట్ అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నామని విన్నవించారు. ఖమ్మం జిల్లా విశిష్టత, నైసర్గిక స్వరూపాన్ని బట్టి అక్కడ ఆదివాసుల ప్రాంతం ఎక్కువగా ఉన్నది కాబట్టి ట్రైబల్ మ్యూజియం, కొమరంభీం పెద్దవిగ్రహం, అలాగే ఆదివాసుల పురాతన చరిత్రకు సంబంధించి విద్యార్థులకు అందుబాటులో అన్ని సదుపాయాలు కలిగిన జిల్లా గ్రంధాలయం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆదివాసీ సమస్యలపై రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేస్తున్నదని ఆదివాసీ నేతలు పెండెకట్ల యాకయ్య దొర, ఈసం నర్సింహారావులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రామణాల లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, టీఎస్ ఏటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, జిల్లా కార్యదర్శి కల్తీ భాస్కర్, ఇల్లందు మండల కార్యదర్శి ఆరేం రవికుమార్, నాయకులు రామకృష్ణ, పగడయ్య, రాంబాబు, గలిగె రాంబాబు, బొర్రా రాంబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



### పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) -** యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమ్మళ్ళ మల్లేష్ యాదవ్ అన్నారు.ఈ నెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు కేరళలో జరిగిన జాతీయ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీలలో 4బంగారు పథకాలు సాధించిన మల్లేష్ యాదవ్ ను పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు,కోచ్ షమీఉద్దీన్ శాలువ,పూలబొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. దేశ భవిష్యత్తు యువతి, యువకుల పైనే ఆధారపడి ఉందని,యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉన్నట్టు అని అన్నారు. షమీ ఉద్దీన్ కోచ్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ నెగ్గడం, అదేవిధంగా ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతి,యువకులను రాష్ట్ర, జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది యెర్రా కామేష్, వై.సుబ్రమణ్యం, ఎలక్ట్రికల్ ఏడి రవి, పాషా, లారెన్స్, పార్థు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

### కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీలు హక్కుల సాధనకై ఉద్యమించాలి

### ఉద్యమనేత దిండిగల రాజేందర్




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** తనునమ్మిన సిద్ధాంతాల కోసం తన జాతికోసం దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలను అర్పించిన కొమురం భీమ్ జల్-జంగిల్-జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచారని భద్రాద్రి జిల్లా గ్రంధాలయసంస్థ మాజీ ఛైర్మెన్ దిండిగల రాజేందర్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఉద్యమనేత రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత సంజీవ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని కొత్తబస్టాండ్ సెంటర్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రంగనాథ్, ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, టౌన్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబి, జనరల్ సెక్రెటరీ పరుచూరి వెంకటేశ్వర్లు, నాయకులు, వసంతు, జబ్బర్, ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, పాలడుగు రాజశేఖర్, మునిగంటి శివ, లలిత్ కుమార్ పాసి, ఇమ్రాన్, రాచపల్లి శ్రీను, తుంగపల్లి మహేష్, చిన్నారి, ఉపేందర్, పరికిపల్లి రవి, గడ్డి శ్రీనివాస్, బజారు సత్యనారాయణ, ఈదుల ముత్తయ్య, దేరంగుల పోశం, కిషన్ పాసి, జనార్దన్ రెడ్డి, భాగ్య, రాజ్ కుమార్, రాంలాల్ పాసి, నారాయణమ్మ, మదర్ బి, మౌనిక, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐని కలిసిన ఇల్లందు సిపిఐ శ్రేణులు




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ కుమార్ గౌడ్ ను ఇల్లందు సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు సారయ్య ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సిపిఐ, ఏఐటీయూసీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉన్నారని లాఅండ్ ఆర్డర్ కు సహకరించి తమసహకారాన్ని అందిస్తామని సీఐకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు దేవరకొండ శంకర్,బంధం నాగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాసరావు, బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బొల్లి కొమురయ్య, బసిపాక రవి, ఆకుల చందర్రావు, నాదెండ్ల శ్రీనివాసరెడ్డి, ఎస్కె వలి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన తుళ్లూరి బ్రహ్మయ్య



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** రామానుజ వరంలో స్వర్గీయ అయోధ్య చిత్రపటానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, పూలమాలవేసి నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రకాడ సానుభూతి తెలియజేసారు. నివాళులర్పించిన వారిలో పుచ్చకాయల శంకర్, పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# దమ్మపేటలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం దమ్మపేటలో పర్యటించారు. పర్యటనలు భాగంగా స్థానిక వినాయక ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సోషల్ మీడియా కోఆర్డినేటర్ జెట్టి వెంకటేశ్వరరావు రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, పొంగిలేటి అభిమాని సాయల నరసింహారావు తండ్రి సాయిల వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చందగా మందలపల్లి లోని సాయిల నరసింహారావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నేనున్నా అంటూ భరోసా కలిగించారు. అనంతరం సోమవారం జరిగే దశదిన కర్మ కార్యక్రమం గురించి సాయిల నరసింహారావును అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బంది ఉన్నా తనకు తెలియపరచాలని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అధ్యక్షులు మువ్వా విజయబాబు, జిల్లా నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, ములకలపల్లి మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతనేని ప్రసాద్, చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, రావు గంగాధరరావు, యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, చిన్న శెట్టి చిట్టిబాబు, ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, దిశా కమిటీ జిల్లా సభ్యురాలు సొంగా ఏసుమణి, పట్టణ కాంగ్రెస్ నాయకులు రొయ్యల కుమార్, ఈశ్వర ప్రగడ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయతకు ప్రతీక





### వెల్లివిరిసిన అనుబంధం

### పసి మనసుల్లో ఆత్మీయ అనురాగం

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అన్నా చెల్లెల అనుబంధం అక్క తమ్ముళ్ల ఆప్యాయత ఇంటింటిన వెల్లి విరిసింది. అన్న చెల్లెల్ల అనుబంధాన్ని పసి మనసుల్లో పెనవేసుకుపోయే విధంగా ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు ఆ బంధాలను నెమరు వేసుకుంటూ తమ పిల్లలతో, సంబంధీకులతో రాఖీలు కట్టించి అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని తెలియజేశారు. పసి మనసుల్లో ప్రేమలు ఆప్యాయతలు తెలిసేలా, భావితరాలు సంప్రదాయాన్ని అనుసరించేలా ప్రశాంతమైన వాతావరణంలో పిల్లలకు తెలియచేయటం అనేది భావి తరాలకు మంచి నడవడిక తెలుపటమే అని కొందరు కొనియాడారు.

# ట్రాన్స్ ఫార్మర్లు దొంగిలించి రాగి అమ్ముతున్న ఐదుగురి అరెస్టు

### డి.ఎస్.పి రవీందర్ రెడ్డి



**పినపాక, సూర్య (మేజర్‌న్యూస్)-** మండలం ఏడూళ్ల బయ్యారం పోలీసుస్టేషన్‌లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు. వివరాల్లోకి వెళితే.. అశ్వాపురం మణుగూరు, పినపాక పాలు గత కొంతకాలంగా విద్యుత్ ట్రాన్స్ఫారంలో దొంగిలించడంతో రైతులు, విద్యుత్ శాఖ అధికారులు అనేకసార్లు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదే క్రమంలో రైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి హైదరాబాద్, పాల్వంచ, స్క్రాప్ షాపులో అమ్ముతున్న ఈ ముఠా సభ్యులు వారి వద్ద నుండి 258 కేజీల రాగి, ఒక్క కియా కార్, స్కూటీ, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ దొంగలపై సుమారు వివిధ పోలీస్ స్టేషన్లో 13 కేసు ఉన్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుల్ల బయ్యారం సీఐ ఏర్పుల వెంకటేశ్వరరావు, ఏడుల్ల బయ్యారం ఎస్సై సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# అద్దె ఆర్టీసీ బస్సు నిర్లక్ష్యం

### తృటిలో తప్పిన పెను ప్రమాదం...

### బస్ వెనుక రెండు టైర్ లు ఊడిపోయి, పక్కన వెళుతున్న స్కూటీ కి ఢీ..

### ఇద్దరుకు స్వల్ప గాయాలయ్యాయి..



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలో మిట్టగూడెం ప్రధాన రహదారిపై మణుగూరు డిపోకి చెందిన అద్దె ఆర్టీసీ నిర్లక్ష్యంతో బస్‌కి పెను ప్రమాదం తప్పింది. బస్ వెనకాల యాక్సిల్ రాడ్ విరిగిపోవడంతో వెనుకభాగన ఉన్న రెండు టైర్ లు ఒక్కసారిగా ఊడిపోయి , బస్ పక్కనే వెళుతున్న స్కూటీ ని ఢీ కొట్టడంతో స్కూటీ పై వెళుతున్న ఇద్దరుకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనతో బస్‌లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించటం తో పెద్ద ప్రమాదం తప్పింది. అద్దె బస్ ఓనర్ నిర్లక్ష్యం గా ఉన్న ఆర్టీసీ అధికారులు బస్‌ని చెక్ చేసి పంపించాలి కానీ అద్దె బస్సుల పట్ల ఆర్టిసి ఉదాసీన వైఖరి ఈ ప్రమాదాన్ని కారణమని పలువురు అభిప్రాయం పడుతున్నారు. ఈ ఘటన సమయంలో బస్సులో సుమారు 60 మంది ప్రయాణిస్తున్నారు. ఈ బస్ బోల్తా పడి ఉంటే చాలా ప్రమాదం జరిగి ఉండేది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పై తగు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు. ఏది ఏమైనా మణుగూరు ఆర్టీసీ డిపో అధికారుల నిర్లక్ష్యం తరచు వార్తల్లో నిలుస్తోంది. ఈ ప్రమాదం తో ప్రధాన రహదారి పై ట్రాఫిక్ నిలిచిపోవడం తో అశ్వాపురం సి.ఐ అశోక్ రెడ్డి తన సిబ్బంది అక్కడి చేరుకుని ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# గిరిజన సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

### గిరిజనాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి ఆదివాసి నాయకులు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) -** ప్రపంచ ఆదివాసి దినోత్సవం మణుగూరులో సిపిఐ అనుబంధమైన గిరిజన సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండలంలో హనుమాన్ టెంపుల్ దగ్గర ఉన్నటువంటి కొమరం భీం విగ్రహానికి ముందుగా గిరిజన సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సొందే కుటుంబరావు, గిరిజన సమైక్య నాయకులు పూలమాలవేసి. నివాళులర్పించారు. కొమరం భీమ్‌కు జోహార్లు అర్పిస్తూ ఆయన ఆశయ సాధనలు కొనసాగిస్తాం, అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ గిరిజనుల పట్ల పాలకులు చిత్తశుద్ధి అవలంబించారని, కేంద్ర, ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి పట్ల అంకిత భావంతో పనిచేయాలని, అడవుల్లో ఉండే గిరిజనుల పట్ల వారి అభివృద్ధి కోసం కొమరం భీం ఎన్నో త్యాగాలు పోరాటాలు కొనసాగించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తుకు ఉద్యమాలు చేయాలన్నారు. ఇప్పటికైనా పాలకులు గిరిజనుల మీద చిన్న చూపు మానుకోవాలని, అందరి విద్యా ఉద్యోగం ఉపాధి అవకాశాలలో సమానత్వంగా చూడాలని, గిరిజనులకు కూడా సక్రమంగా రిజర్వేషన్ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు బాడిశ సతీష్, వజ్జ వెంకటేశ్వర్లు, నాయకులు కన్నెబోయిన ప్రసాద్, చీమల రమేష్ తాటి రాజేష్, పాయం చంటి ,నెమళ్ళ ఉపేందర్‌లి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసీ కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

### నియోజకవర్గ ప్రజలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే జారె




**అశ్వారావుపేట ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ గిరిజన భవన్‌లో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆదివాసీ ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు మన సమాజానికి వెన్నెముకని వారి సంస్కృతి సంప్రదాయాలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తూ ఆదివాసీల హక్కులు భూములు జీవనోపాధి రక్షణకు కట్టుబడి ఉందన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల్లో ఆదివాసీ యువతకు మరింత సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి ఆదివాసీ కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్టు వివరించారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసి సంప్రదాయాల నడుమ డోలిల చప్పులతో జవ్వాజి విగ్రహం నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వజ్జ ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పూనెం శ్రీను మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ నడుంకట్టి ఆదివాసీ సంరక్షణకు కృషి చేయాలనీ కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులువజ్జ ఎర్రయ్య, జిల్లా కార్యదర్శి మోకాలి కన్నయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి ఈసం సాంబయ్య, మండల అధ్యక్షులు గోవిందా నరసింహారావు, మహేందర్, జావాజీ జోషి, కల్తీ వసంతరావు, కుంజా రామస్వామి, కుంజా సత్యం, పాయం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# బూసరాయి హత్య కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్

### ఇల్లందు డీఎస్పి చంద్రబాను వెల్లడి



**ఆళ్లపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) -** మంత్రాలు చేస్తున్నాడనే నేపథ్యంలో గత మూడు రోజుల క్రితం మండల పరిధిలోని భూసరాయి గ్రామంలో మడకం బీడ అలియాస్ రాజు అనే వ్యక్తిని దారుణ హత్య చేసిన సంఘటన విధితమే. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఎస్సై సోమేశ్వర్ విచారణ చేయగా ఆరుగురు నిందితులు పరారీలో ఉండగా వారు శనివారం పెద్ద వెంకటాపురం అడవిలో నుండి చత్తిస్గఢ్ రాష్ట్రంలోని వారి సొంత గ్రామాలకు పెద్ద వెంకటాపురం గ్రామం మీదుగా వెళ్లబోతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టేకులపల్లి సిఐ సత్యనారాయణ, ఎస్సై సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది అదే గ్రామంలోని ప్రైమరీ స్కూల్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. సింగారం వైపు అడవిలో నుంచి గోనసంచి పట్టుకొని వెళ్తున్నటువంటి ఆరుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నం చేయగా మడవి రాజు, మొక్కటి చిన్న సోమయ్య, భీమయ్య, వంజం గంగ, జోగా, వెంకటేశ్వర్లులను పట్టుకున్నారు. వారిని విచారించగా నేరస్తులు నేరం ఒప్పుకోగా స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను ఎదుట నిందితులను అరెస్ట్ చేసారు.

# భద్రాద్రిలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు













**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను పాటించడంలో ప్రపంచ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉందని, ఎక్కడో దూరముగా అడవులలో నివసిస్తూ అటవీ సంపద పై వచ్చే ఆదాయంతో జీవిస్తూ ఉంటారు.అటువంటి ఆదిమవాసుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండ కాపాడుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు భద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో ఘనంగా నిర్వహించారు. శనివారం భద్రాచలం ఐటీడీఏ గిరిజన భవనంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సబ్ కలెక్టర్ మ్రీ ణా ల్ శ్రేష్ట, ఐటీడీఏ పీవో బి,రాహుల్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ నేపథ్యంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఎమ్మెల్యే తెల్లం మాట్లాడారు.అల్లూరి సీతారామరాజు ,గంట దొర, మల్లుదొర, కొమురం భీం వంటి ఎందరో ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించి ప్రాణత్యాగం చేశారని అన్నారు.1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్ లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఆగస్టు 9న తీర్మానం చేసిందన్నారు.నేటి నుండి ప్రపంచం వ్యాప్తంగా ఆదివాసి తెగల గిరిజనులు వారి సంస్కృతి సంప్రదాయాల పండుగ వేడుకగా ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. ఆదివాసీల సంక్షేమానికి ఐటీడీఏ ఎంతో కృషి చేస్తుందని, విద్య, వైద్యం వ్యవసాయం మౌలిక వసతులకల్పన, గిరిజన సంక్షేమ హాస్టల్లో విద్యార్థినీ విద్యార్థుల రాష్ట్ర ప్రభుత్వం 40% డైట్ చార్జీలు, వందల శాతం కాస్మోటిక్స్, కొత్త మెనూ ప్రవేశపెట్టి పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అందిస్తుందని, ప్రతి విద్యార్థి చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు అని చదువుతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలు మరువకూడదని, ప్రతి గిరిజన కుటుంబాల ఆరోగ్యపరంగా గిరిజన యువతి యువకులకు ఐటీడీ ద్వారా వివిధ రంగాలలో శిక్షణ అందించి స్వయం ఉపాధి, జీవనోపాధి సౌకర్యాలు, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు వైద్యులు సీట్లు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా డాక్టర్లు ఇంజనీర్లు కావాలని అందుకు విద్యార్థులు బాగా శ్రమించాలని సూచించారు.గిరిజన గ్రామాలలో వైద్యం, విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు.చర్ల, మణుగూరు, పి హెచ్ సి సెంటర్లు ప్రారంభించి అధునాతన వైద్య పరికరాలతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. పోడు వ్యవసాయ సాగు గిరిజన రైతులకు సబ్సిడీతో వెదురు మునగ పామాయిల్ పంటలు వేసుకునేలా ప్రోత్సహిస్తున్నామని, అలాగే చేపల పెంపకం ద్వారా కూడా ఆర్థిక పరిపుష్టి చెంది జీవనోపాధి పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఆదివాసి గిరిజన యువకులు భాషతోపాటు శాస్త్రీయ పరంగా కూడా మార్పులు రావాలని ప్రతి ఒక్కరికి వివిధ రంగాలలో శిక్షణ అందిస్తామని అలాగే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. గిరిజన సంక్షేమానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని కొండరెడ్ల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం నేపథ్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఆదివాసి తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి ఆదివాసి జెండా ఆవిష్కరణ చేసి ఆ మహనీయులకు ఘన నివాళులర్పించారు.అనంతరం పిఓ బి,రాహుల్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల పిల్లల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు ,వసతిగృహాలు గురుకుల పాఠశాలలు నెలకొల్పి వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ,గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంద దడానికి ఐటిడిఏ .సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకే అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సబ్ కలెక్టర్, మ్రీ ణా ల్ శ్రేష్ట ఉత్సవంగా ఉన్నారని తెలియజేశారు.అనంతరం, గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలను వారు తిలకించారు.

### కోయ భాష పై ప్రత్యేక ఫోకస్ - పిఓ..

గిరిజన సంక్షేమానికి ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు, కోయ బాషా పరిరక్షణ కొరకు కోయ భాష పై ప్రత్యేక ఫోకస్ తో గిరిజన తెగల ఇలవేల్పుల పరిశోధనకు అనేక విధములుగా ప్రయత్నం చేస్తున్న ఐటిడిఏ పిఓ బి,రాహుల్ ని వివిధ గిరిజన సంఘాల నాయకులు గజమాలతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ గిరిజనులకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ వారు మన అటవీ సంపాదన కొల్లగోడుతుంటే ఆదివాసి మహనీయులు వారిని అడ్డుకొని అడవులు అంతరించిపోకుండా కాపాడడం వలన నేడు మనం అటవీ ఫలాలను సేకరించి జీవనోపాధి పెంపొందించుకుంటున్నామని అన్నారు. మనభూమి మన అడవి మన పంట పొలాలు కాపాడుకోవడం చట్ట ప్రకారం మన హక్కు అని, కాపాడుకున్న మన భూమిలో ఆర్గానిక్ పంటలు వేసి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలని గిరిజనుల సంక్షేమానికి నా వంతు కృషి తప్పకుండా చేస్తానని, గిరిజన రైతులు కానీ నిరుద్యోగ యువతీ, యువకులు గాని వారు ఏ సహాయం కోరిన తప్పకుండా చేస్తానని, ముఖ్యంగా రైతులు పి ఎం జెన్ జీవన్ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీతో చేపల చెరువులు, పండ్ల చెట్లు, మునగ చెట్లు, ఆయిల్ ఫామ్ తోటలు, చేపల పెంపకం, మేకల పెంపకం వంటి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. ఎంఎస్ఎంఈ యూనిట్ పథకం ద్వారా జీవనోపాధి పొందుతున్న గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు ప్రధానమంత్రి నోట మన్ కి బాత్ లో మహిళలను ప్రశంసించడంతో మన జిల్లా పేరు లండన్ వరకు ఖండాంతరాలకు పాగిపోయిందని,మన సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన కళాఖండాలు ముఖ్యంగా నాయకుడు సంబంధించిన దేవరల మాస్కులు 150 వరకు ఢిల్లీకి పంపించామని ఈరోజు ఢిల్లీలో ఎవరు నోటివంట విన్న మన జిల్లా పేరే మారుమోగుతుందని తెలిపారు.క్రీడల్లో కూడా మన గిరిజన విద్యార్థిని విద్యార్థులు మన జిల్లాలోనే అంతర్జాతీయ స్థాయిలో రాణించడం చాలా గర్వకారణమని, క్రికెట్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్లో కూడా మన గిరిజన పిల్లలే ఉండడం చాలా సంతోషకరమని అన్నారు. గిరిజన యువతకు వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, జీవనోపాధి కొరకు ఇచ్చే శిక్షణలకు గిరిజన యువత ముందుండాలని అన్నారు. మారుమూల ప్రాంత గిరిజనుల కొరకు జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక ఆధార్ క్యాంపు ఏర్పాటు చేశామని దాదాపు 6000 మంది ఆధార్ కార్డుల కోసం పేర్లు నమోదు చేసుకున్నారని వారందరికీ అందించడం జరిగిందని అన్నారు. గిరిజన యువతకు ఆర్థిక పరిపుష్టి చెందడానికి అన్ని రకాల శిక్షణలు అందిస్తామని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా నేర్చుకునేది ఏది లేదని మీ గ్రామంలో దొరికే వనరుల తోటే జీవనోపాధి పొందే శిక్షణాలు అందిస్తామని అన్నారు. గిరిజనుల హక్కుల కొరకు రూపొందించిన చట్టాలు అమలయ్యే విధంగా చూస్తామని, పీసా చట్టం పగడ్బందీగా అమలు చేస్తామని, ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా అమలు చేసే ప్రతి పథకాలు గిరిజనులకే చెందేలా చూస్తామని, ప్రతి గ్రామంలో ఇందిరా సౌర జలవిద్యుత్ పథకం ద్వారా ప్రతి గిరిజన కుటుంబాలకు కరెంటు బోరు మోటారు సబ్సిడీ ద్వారా అందిస్తామని గిరిజన రైతులు మామూలుగా వేసుకునే పంటలు కాకుండా పట్టు పరిశ్రమ, పుట్ట గొడుగులు వంటి పంటలు వేసుకుని వారు జీవించడమే గాక పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని , గిరిజనులకు విద్యా వైద్యం వ్యవసాయం పరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## రూ 16 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** తోగూడెం సమ్మక్క సారక్క గుడి ఎస్సై రంజిత్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా ఉదయం సుమారు 9:45 గంటల ప్రాంతంలో అశ్వాపురం వైపు నుండి మణుగూరు వైపునకు ఒక ఆటో అనుమానాస్పదంగా వస్తుండగా ఆటోని ఆపి తనిఖీ చేసారు. అట్టి ఆటో లో 32 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా తోడం శ్రీను, బానోత్ కుమార్,ఇద్దరు వ్యక్తులు అట్టి గంజాయిని ఒరిస్సా నుండి కొనుగోలు చేసి అట్టి గంజాయిని వరంగల్ తరలిస్తున్నారని విచారణలో తేలింది. ఇద్దరు ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## పాత్రికేయుడు గంగాధర్ మేనల్లుడను పరామర్శించిన మంత్రి పొంగులేటి...

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** సీనియర్ పాత్రికేయుడు గంగాధర శ్రీనివాసరావు మేనల్లుడు మల్లారం కాలనీకి చెందిన జిజ్జవరపు ప్రతాప్‌ను తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రతాప్ నివాసంలో పరామర్శించారు. హైదరాబాదులోని ఉద్యోగం చేస్తున్న ప్రతాప్ ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వెన్నుముక, కాలర్ బోన్ దెబ్బ తినడంతో హైదరాబాదులోని సింధు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 45 రోజులు పాటు చికిత్స పొంది చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో పొంగులేటి పరామర్శించారు.ఈ దిశలోనే వెన్నుముక దెబ్బతినడంతో రెండు చేతులు పూర్తిగా పనిచేయడం లేదని మంత్రి పొంగిలేటికి గంగాధర్ తెలిపారు. దిగులు చెందాల్సిన అవసరం లేదని తను అండగా ఉంటానని మంత్రి పొంగులేటి భరోసా కల్పించారు. పరామర్శించిన మంత్రి పొంగు లేటి వెంట స్థానిక నాయకులు



పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, రావు గంగాధరరావు, యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, తదితరులు ఉన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన జూపల్లి

**ఎక్కడ రాజీ పడొద్దు -అని దిశానిర్దేశం**

**రింగ్ లో బోర్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వెయ్యండి**



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట ఖమ్మం టు దేవరపల్లి రోడ్డు శాంక్షన్ అయ్యి ఖమ్మం రోడ్డులో ఇటీవలె 8కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణచే ప్రారంభమైన విషయం తెలిసిందే.అయితే ఆ పనులను జిల్లాస్థాయి నాయకులు జూపల్లి రమేష్ బాబు పరిశీలించారు. రోడ్డు నాణ్యత పరిమాణాలు ఎక్కడ కూడా తగ్గకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని, భావి తాలవారికి కూడా రోడ్డు చెక్కు చెదరకుండా అందించే బాధ్యత మనపై ఉందని, అదే విధంగా రింగ్ రోడ్డులో ఉన్న మొక్కలకు నీటిని అందించేవిధంగా బోర్ నిర్మాణం చేపడదాం అని, బోర్, నీటిని మొక్కలకు అందించే డ్రిప్ దాని నిర్మాణానికి అయ్యే వ్యయం అంచనా వెయ్యాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట మండల నాయకులు జుపల్లి ప్రమోద్,కేదార్నాథ్, దండాబత్తుల నరేష్, బండారు శ్రీను, దండాబత్తుల రమేష్, మిండా హరి బాబూ, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి– ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి రాఖీ పౌర్ణమి ప్రతీక అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కా, తమ్ముళ్ళ, అన్నా, చెల్లెళ్ల వెల కట్టలేని ఆప్యాయతలు, అనురాగాలకు ఈ పండుగ నిలువెత్తు నిదర్శనమన్నారు. రక్షా బంధన్‌ను కుటుంబసభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే ఇంట్లో పలువురు మహిళలు, బంధువులు, చిన్నారులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు రాఖీలు కట్టారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం






**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** గుండాల పోలీసుల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సభలో సిఐ రవీందర్ మాట్లాడుతూ 1994 నుండి ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకోవాలని, ఆదివాసులకు విద్య, వైద్యం సరిగా అందటం లేదని, పౌష్టిక ఆహార లోపం వల్ల చాలా మంది పిల్లలు మరణిస్తున్నారని ఐక్య రాజ్య సమితి తెలిపిందన్నారు. అదే విధంగా ఆదివాసీలు వెనకబాటు తనానికి విద్య కూడా ఒక కారణమని, విద్య ద్వారానే ఉద్యోగాలు సాధించవచ్చు అని, అదేవిధంగా రాజకీయాల్లో రాణించాలన్న విద్య అవసరం అని, వ్యాపారం చేయాలన్న, వ్యవసాయంలో మెలకువలు నేర్చుకోవాలన్న విద్య అవసరమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదివాసి అభ్యున్నతికి పోలీస్ శాఖ ఎప్పటికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. అనంతరం వివిధ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆదివాసి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.అనంతరం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గుండాల ఎస్సై సైదా రాహుఫ్, ఆదివాసి నాయకులు కోడెం వెంకటేశ్వర్లు, ఈసం కృష్ణ, ఊకె బుచ్చయ్య, వ్యాపారస్తులు మాడె మంగయ్య, మానాల వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుపై వర్షపునీరు నిలిచిన దృశ్యం





**గానుగపాడులో రోడ్డు అధ్వానం**

**చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని గానుగపాడులో అంతర్గత రోడ్డు అధ్వానం గా మారాయి. శనివారం కురిసిన వర్షానికి నీరు రోడ్డు పై నిలిచి సీసీ రోడ్డు సైతం బురదమయం గా కనిపిస్తుంది. తమ పంచాయితీ విధుల్లో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేక ప్రతి యేటా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు





**ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న సమాజం**

**ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి**

**చట్టాలను పరిరక్షించడంలో ప్రభుత్వాలు విఫలం**

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోడియం బాలరాజు, మాజి ఎంపీపీ మంజు భార్గవి**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అక్షర సమిధ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటర్లో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య జెండా ఆవిష్కరించి బస్టాండ్ సెంటర్ నుంచి గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాల నృత్యాలతో గిరిజన వేషధారణతో కొమ్ము దాన్స్ కోలాటాలు నడుమ కొమరం భీమ్ స్థలం వరకు ప్రదర్శనగా వెళ్లి జై ఆదివాసి జై జై ఆదివాసి అంటు నినాదాలు చేసి కమ్యూనిటీ ప్రాంగణంలో మాజి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఆదివాసి జెండాను ఆవిష్కరించారు.తదనంతరం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం ఆదివాసి అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఈడబ్ల్యుసిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోడియం బాలరాజు పలువురు ఆదివాసి నాయకులు మాట్లాడుతూ 1994 ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి ఆదివాసి హక్కులను గుర్తించాలని డిక్లరేషన్లో పేర్కొందని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో సుమారు 40 కోట్ల మంది ఆదివాసులు జీవిస్తున్నారని అన్నారు. ఆదివాసిల జీవనశైలి వారి అలవాట్లు సాంప్రదాయాలు అన్ని ఎంతో విశిష్టమైనవి అని, వారి సంస్కృతి సాంప్రదాయాలను వారి హక్కులను కాపాడుకోవడం కోసం ప్రభుత్వాలు కృషి చేయాల్సింది పోయి నీరు గారిచే విధంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు ఆదివాసి ప్రాంతాల్లో ఆదివాసిలను అడవులు భూమి సహజ వనరులపై హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి అభివృద్ధికి తోడ్పడితే అదే నిజమైన ఆదివాసి గిరిజన దినోత్సవం అని తెలిపారు.గతంలో గిరిజనేతరులు అగ్రవర్ణ నాయకులు ప్రభుత్వాలు పాలకులు ఆదివాసి హక్కులను కాలరాసారని వారు గుర్తు చేశారు. నిజం నిరంకుశ గుండెల్లో నిప్పుల కుంపటిగ రగిలి... బానిస ప్రజల బతుకుల్లో భరోసా బావుటాగ వెలిగి.. ఆదివాసి గోండు తెగలకై అలుపెరుగని పోరాట ధీరుడై జల్ జంగిల్ జమీన్ హమారా తెలంగాణ గడ్డపై మీ పెత్తనం ఏందిరా అంటూ జాతి విముక్తి నంటూ అడవి తల్లి ఒడిలో తూటాల వేట జల్లెడలో అసువులు బాసిన కొమరం భీమని కొని యాడారు.ఈ కార్యక్రమంలో తెల్లం వెంకటేశ్వర్లు, కోర్స జేజీ రాంబాబు, ఏఈడబ్ల్యుసిపి జిల్లా కార్యదర్శి జోగ రాంబాబు,మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు, పాయం నరసింహారావు, అక్షర సమిధ వ్యవస్థాపకులు ఊకే కిషోర్ బాబు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సతీష్, పెండకట్ల పాపారావు, పూనెం లక్ష్మయ్య, కోపరేట్ డైరెక్టర్ ఈసం సాంబశివరావు, పెండకట్ల సత్యం,కొమరం నరసింహారావు, గొగ్గెల గాదెరాజు, కొమరం వెంకటకృష్ణ,వినోద్,రమేష్ రామనాథం, మాజీ సర్పంచ్ గలిగే సమ్మక్క,గొగ్గెల లక్ష్మి, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, వివిధ గ్రామాల ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో ఆదివాసి భవన్ వద్ద నాయకులు

**ఆదివాసి హక్కుల కై పోరాడుదాం.!**



**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) –** గోండు బొబ్బిలి కొమరం భీమ్ ఆశయాలను ముందుకు సాగిస్తూ ఆదివాసి హక్కుల పరిరక్షణ కు పోరాడుదామని ఆదివాసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గిరిజన గ్రామాల్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ ప్రధాన కూడలిలోని ఆదివాసి దిమ్మె వద్ద జెండా ఆవిష్కరించిన గిరిజన నాయకులు స్థానిక ఆదివాసి భవన్ వద్దకు చేరుకొని కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల జిల్లా, మండల నాయకులు బొర్రా సురేష్, కోడెం నర్సింహారావు, కుంజా వెంకటేష్, మల్లం కృష్ణ, పద్దం వినోద్, మడివి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని బోడు గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై రాజేందర్, బోడు ఎస్సై శ్రీకాంత్ లను బోడు గ్రామానికి చెందిన దొర కుంజ సాంబయ్య, పటేల్ మాడే లాలయ్య, పెద్దమనిషి పొదెం మల్లయ్య, తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తి సత్యనారాయణల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఈది గణేష్, పోశాలు, ఎట్టి నర్సింహారావు, కుంజా వీరభద్రం, మాడె బాబు, సమ్మయ్య, ఈసాల రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ వేడుకలున నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణకై వారిని చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా ఆగస్టు 9 న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ దివస్ గా 1994 లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది అని చెపుతూ ఆదివాసీలకు ఆరాధ్యుడైన భీం సేవలను కొనియాడారు. కొమరంభీం, బిర్సాముండా లాంటి వీరుల వల్లనే నేటి ఆదివాసీలు స్వేచ్ఛగా బ్రతకగలుగుతున్నారన్నారు. అనంతరం కొమరంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించన కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు భాష భూమి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఆదివాసుల చరిత్ర సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అవసరాలని వివరించారు.ఆదివాసుల ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గిరిజనులకు ఎల్లప్పుడు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు. ఆదివాసీ నాయకులు బట్టా సత్యనారాయణ పోడియం అనిల్, తెల్లం వీరభద్రం లు



మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఆదివాసీ వేడుకలు నిర్వహించుట చాలా ఆనందంగా ఉందని ఇది ఆదివాసీలపట్ల ఉన్న ప్రేమను చిత్తశుద్ధిని తెలియజేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓరుగంటి రమేష్ బాబు, బేతం రామకృష్ణ, బట్టా సత్యనారాయణ, పోడియం అనిల్ కుమార్, కారం శ్రీను, తెల్లం వీరభద్రం,తూము వీర రాఘవులు, బారాసు సంపత్, గొల్లపల్లి నరేష్, పాయం సర్వేశ్వరరావు, ఎస్ కే .మోసీన్, కోలా శశికాంత్, తాటి రామారావు, కొండ్రు రామచంద్రయ్య, తాటి భద్రయ్య, కలేటి వీరయ్య, సోడే చుక్కయ్య, మడకం దేవా, శెట్టిపల్లి ధర్మారావు, సబ్కా పిచ్చయ్య, సోలం నారాయణ, తంగెళ్ల రాజు, అనుబత్తుల సతీష్, సోడ్ జోగయ్య, కుర్సం చందు, పాయం సాయి, పోడియం పవన్, సోడి ధర్మయ్య, సవలం నిర్మయ్య, సోడి గణేష్, మడివి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పందా)లో చేరికలు

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య.

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజాపంథా) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను చూసి ఆకర్షితులై గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం, మటన్ లంక గ్రామాల నుండి ఊకె బాబు, కుంజా కృష్ణ లు శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపంథా పార్టీ మారిన పరిస్థితికి అనుగుణంగా తన పంథాను మార్చుకొని భారతదేశాన్ని పెట్టుబడిదారీ దేశంగా గుర్తించి, వర్గ పోరాటాలను ఉదృతం చేస్తున్న క్రమంలో దేశంలోనే అనేకమంది విప్లవకారులు తమ వైపు ఆలోచిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఊకె బాబు, కుంజా కృష్ణ చేరికలు మండలంలోని పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని వారు కొనియాడారు. వీరే కాకుండా మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ప్రజాపందా ఎంచుకున్న మార్గం సరైందని భవిష్యత్తులో ఈ పార్టీలో చేరడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం



అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కి వేస్తూ, విప్లవ కారులపై తప్పుడు కేసులు పెట్టి జైలులకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఇందిరా గాంధీ లాంటి వారు ఎమర్జెన్సీని పెట్టి విప్లవకారులను అణిచివేయడానికి పగటి కలలు కనీ విఫలమయ్యారని, బిజెపి ప్రభుత్వం కూడా అదే పరిస్థితిని భవిష్యత్తులో ఎదుర్కొంటుందని వారు ఈ సందర్భంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజా పందా) నాయకులు తెల్లం రాజు, కోడూరీ జగన్, ఈసం చంద్రయ్య, బోత్ర వెంకన్న, పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, సనప కుమార్,వూకె శ్రావణ్, మోకాళ్ళ ఆజాద్, పూనెం ప్రభాకర్, పూనెం మోహన్ రావు, లక్ష్మీనారాయణ ,అరేం రమేష్, మోకాళ్ళ పోతయ్య ,ఊకే వెంకన్న, ఈ సం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండల కేంద్రంలలో ప్రభుత్వం అధికారికంగా ఆదివాసి దినోత్సవాన్ని జరపాలి





### ఆదివాసి చట్టాలను కాపాడాలి

**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాచలం ఆటో జేఏసీ,సిపిఐ ఎంఎల్ మాసలైన్ పార్టీ,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్, పాత మార్కెట్ సెంటర్‌లో గల మన్యం వీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు సాధనపల్లి సతీష్ , మునిగేలా శివ ప్రశాంత్ లు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఐటిడిఏ పరిధిలో మాత్రమే అధికారికంగా జరుపుతున్నారని వారన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఆదివాసీల్ని ఐక్యం చేసి మన్యం వీరుల గురించి వివరించి ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ ప్రతి ఆదివాసి బిడ్డని పాల్గొనేలా చేస్తూ ఆదివాసి చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసీలు కలిసి పోరాటాలు నిర్వహించాలని ఆదివాసి ప్రజలందరినీ చైతన్యవంతం చేస్తూ మండల కేంద్రాలలో కూడా అధికారికంగా చేయాలని వారు అన్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పండగ చేయాలని నిర్ణయించడం సంతోషకరం కానీ ఆదివాసులు పడుతున్న బాధల్ని గుర్తించాలని,ఆదివాసుల్ని మోసం చేస్తూ వ్యాపారాలు ,కాంట్రాక్టర్లు ఇసుక మాఫియా , వైన్స్ సిండికేట్ మాఫియా ఇలా ఎన్నో చేస్తున్నారని వాటి అన్నిటి మీద కూడా వారందరికీ చైతన్యవంతం చేస్తూ వారిని మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ వారి జీవన అభివృద్ధికి సహకరిస్తూ నిరంతరం ఆదివాసీలను ప్రభుత్వాలే ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు.ఆదివాసులందరికీ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఆదివాసి సంస్కృతిని ఆదివాసి చట్టాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు శంకరన్న , శ్రీనివాస్ ,సురేష్ ,పాషా .సిపిఐ నాయకులు కొక్కిరేణి అశోక్ కుమార్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# అక్క తమ్ముళ్ల అనుబంధానికి రక్షాబంధన్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా శనివారం అన్ని గ్రామాలలో అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా చిన్నారులు, పెద్దలు రక్షాబంధన్ సోదర సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమను చాటి చెప్పేందుకు అత్యంత ఘనంగా జరుపుకునే పవిత్రమైన పండుగ రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని తాటి సుబ్బన్న గూడెం గ్రామంలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బీఆర్‌యస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసి యోధులు, కొమరం భీమ్,సోయం గంగులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా



నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా ఆదివాసుల సంక్షేమం కోసం పాటుపడతానని ఆదివాసీల అభివృద్దె ప్రధాన లక్ష్యంగా ముందుకెళతానని అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం తుది శ్వాస వరకు పోరాడుతానని ఆదివాసీలందరూ కలిసికట్టుగా ఉండి సమస్యల పరిష్కారం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మసీదులో నూతన కమిటీ ఏర్పాటు

### రాష్ట్రవ్యాప్త కమిటీలో భాగంగా గ్రామంలో కమిటీ ఏర్పాటు

### సదర్ వలి పాషా ఆధ్వర్యంలో నలుమూలలా విస్తరిస్తున్న మసీద్ కమిటీ




**అశ్వరావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వరావుపేట మసీదులో జమాయత్ ఉల్కర్ హింద్ ఆధ్వర్యంలో, మహమ్మద్ అబ్దుల్ కరీంప్ రాషాది అధ్యక్షతన శనివారం నూతన కమిటీ వేయడం జరిగింది. భారతదేశానికి స్వతంత్రం రాకముందుజామియాతే ఉలమా ఏ హింద్ 1919లో సంస్థ ఏర్పాటు చేయడం జరిగినది. స్వాతంత్ర పోరాటము, దేశ రక్షణ, దేశ అభివృద్ధి ఇదే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ప్రతి మండలాల్లో కూడా ఇలాంటిసమస్త ఏర్పాటు చేసి సమస్యలపై పోరాటం చేసే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట%ఎ% దమ్మపేట మండలంలో కూడా ఈ కమిటీ ఏర్పాటు చేయడం కొరకు కొత్తగూడెం నుండి మహమ్మద్ అబ్దుల్ కరీం రషది అశ్వరావుపేట జామ్య మసీదులో వచ్చి ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది, ఈ కమిటీ సభ్యులు ఎంబి రఫీ, అహ్మద్ సదర్, షేక్ షబ్బీర్, అహ్మద్ నాయబ్ సదర్, దమ్మపేట ఎండి ముక్రమ్ ఖాన్, సెక్రెటరీ షేక్ జాకీర్, జనరల్ సెక్రెటరీ షేక్ షరీఫ్, అహ్మద్ ట్రెజరర్ సభ్యులు ఒకటి షేక్ వలీ పాషా రెండు ఆసిఫ్ అలీ మూడు ఫెరోజ్ 4 ఎస్ కే షాకీర్ ఐదు సర్ఫరాజ్ ఆరు షేక్ రహమత్ 7 షేక్ అఫ్జల్ వినాయకపురం 8 షేక్ కరీం గుమ్మడవల్లి9 షేక్ అబ్దుల్ కరీం ఆసుపాక 10 షేక్ అబ్దుల్ షకీల్ మామిళ్ళ వారి గూడెం 11 షేక్ ఇబ్రహీం కొత్తూరు గా ఏర్పాటు చేయడమైనది.

## గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు





**పినపాక,సూర్య (మేజర్ న్యూస్)–** ఆదివాసీల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గోగ్గల రామకృష్ణ అన్నారు. శనివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కొమరం భీం విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. కొమరం భీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆదివాసీ వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు చందా సంతోష్ , పలు ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి, వారి భాష, ఆచారాలను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాలన్నారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 9న జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం, ఆదివాసీల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి, వారి ఐక్యతను చాటడానికి ఒక అవకాశం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు ఉన్నత చదువులు చదువుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నుండి ఏ సహాయం అవసరమైనా వెంటనే సంప్రదించవచ్చని సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ఆటో బోల్తా..

### డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని విజయనగరం వద్ద ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయినట్లుగా సమాచారం. గమనించిన స్థానికులు డ్రైవర్ ను మణుగూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి వివరాలు తెలియాల్సి ఉంది.

## శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ రైలు కు ఎంపీ ఈటల రాజేందర్ మద్దతు

### కృతజ్ఞతలు తెలిపిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** జబల్పూర్ నుండి సికింద్రాబాద్ వరకు శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 11448) పొడిగింపునకు సంబంధించి, కోల్ సెక్టార్ ఇన్‌చార్జ్, భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి చేసిన డిమాండ్‌కు మద్దతుగా, ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ కి లేఖ పంపించారు.ఈ లేఖలో కె.లక్ష్మారెడ్డి విజ్ఞప్తి పత్రాన్ని జతపరుస్తూ, ఈ విషయంపై సానుభూతితో కూడిన తక్షణ పరిశీలన చేయవలసిందిగా కోరారు. అంతకుముందే, కొత్తకాపు లక్ష్మారెడ్డి తరఫున, అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ తరఫున కూడా ఇదే అంశంపై అధికారిక అభ్యర్థన లేఖలు పంపబడినట్లు మంత్రికి తెలియజేశారు.ప్రస్తుతం పశ్చిమ బెంగాల్, జార?ండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లోని కోల్ ఇండియాకి చెందిన 8 అనుబంధ సంస్థలలో, అలాగే తెలంగాణలోని సింగరేణిలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఉద్యోగుల బదిలీలు, కుటుంబ సభ్యుల రాకపోకలు, పండుగలు, అత్యవసర పరిస్థితులు వంటి సందర్భాల్లో ఈ రైలు పొడిగింపు వారికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.కె. లక్ష్మారెడ్డి విజ్ఞప్తి కోల్ బెల్ట్ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని భావిస్తూ,ఈ అభ్యర్థనను ఆమోదించి రైలును సికింద్రాబాద్ వరకు పొడిగించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.త్వరలోనే ఈ రైలు పొడిగింపు సాకారమవుతుందనే ఆశతో, సింగరేణి కార్మికుల తరఫున కొత్త కాపు లక్ష్మారెడ్డి కి కార్యదర్శి, ఏబికేఎంఎస్, వేజ్ బోర్డు సభ్యులు, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు పి. మాధవ నాయక్,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండడేషన్ కమిటీ సభ్యులు టీఎస్ పవన్ కుమార్, అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడే విద్యుత్తు అంతరాయం

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** చుంచుపల్లి సబ్ స్టేషన్ , విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేడబడును. ఈ క్రింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడును.విద్య నగర్, రాంనగర్, .రామాంజనేయ కాలనీ, వేంకటేశ్వర కాలనీ, గాంధీ కాలనీ, వికలాంగుల కాలనీ మాజీ సర్వీసెమెన్ కాలనీ, ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని కొత్తగూడెం ఏడిఈ ,ఓపి హేమచంద్ర బాబు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రైలు సర్వీసులు పునరుద్ధరించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వినతి



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు నుంచి నాలుగు ట్రైన్ సర్వీసులు పునరుద్ధరించాలని కోరుతూ రైల్వే సహాయ మంత్రి రవనిత్ సింగ్ బిట్టుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దిల్లీలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూనవరం లో నూతన రైల్వేస్టేషన్ నిర్మించాలని, కొత్తగూడెం నుంచి అదనపు రైల్వేలైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాంనాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

### ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న సమాజం

### ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

### చట్టాలను పరిరక్షించడంలో ప్రభుత్వాలు విఫలం

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోడియం బాలరాజు, మాజీ ఎంపీపీ మంజు భార్గవి



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అక్షర సమిధ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటర్లో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య జెండా ఆవిష్కరించి బస్టాండ్ సెంటర్ నుంచి గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాల నృత్యాలతో గిరిజన వేషధారణతో కొమ్ము డాన్స్ కోలాటాలు నడుమ కొమరం భీమ్ స్థలం వరకు ప్రదర్శనగా వెళ్లి జై ఆదివాసి జై జై ఆదివాసి అంటు నినాదాలు చేసి కమ్యూనిటీ ప్రాంగణంలో మాజి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఆదివాసి జెండాను ఆవిష్కరించారు.తదనంతరం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం ఆదివాసి అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోడియం బాలరాజు పలువురు ఆదివాసి నాయకులు మాట్లాడుతూ 1994 ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి ఆదివాసి హక్కులను గుర్తించాలని డిక్లరేషన్లో పేర్కొందని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో సుమారు 40 కోట్ల మంది ఆదివాసులు జీవిస్తున్నారని అన్నారు. ఆదివాసిల జీవనశైలి వారి అలవాట్లు సాంప్రదాయాలు అన్ని ఎంతో విశిష్టమైనవి అని, వారి సంస్కృతి సాంప్రదాయాలను వారి హక్కులను కాపాడుకోవడం కోసం ప్రభుత్వాలు కృషి చేయాల్సింది పోయి నీరు గారిచే విధంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు ఆదివాసి ప్రాంతాల్లో ఆదివాసిలను అడవులు భూమి సహజ వనరులపై హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి అభివృద్ధికి తోడ్పడితే అదే నిజమైన ఆదివాసి గిరిజన దినోత్సవం అని తెలిపారు.గతంలో గిరిజనేతరులు అగ్రవర్ణ నాయకులు ప్రభుత్వాలు పాలకులు ఆదివాసి హక్కులను కాలరాసారని వారు గుర్తు చేశారు. నిజం నిరంకుశ గుండెల్లో నిప్పుల కుంపటిగ రగిలి... బానిస ప్రజల బతుకుల్లో భరోసా బావుటాగ వెలిగి.. ఆదివాసి గోండు తెగలకై అలుపెరుగని పోరాట ధీరుడై జల్ జంగిల్ జమీన్ హమారా తెలంగాణ గడ్డపై మీ పెత్తనం ఏందిరా అంటూ జాతి విముక్తి నంటూ అడవి తల్లి ఒడిలో తూటాల వేట జల్లెడలో అసువులు బాసిన కొమరం భీమని కొని యాడారు.ఈ కార్యక్రమంలో తెల్లం వెంకటేశ్వర్లు, కోర్స జేజే రాంబాబు, ఏఈడబ్ల్యుసిఏ జిల్లా కార్యదర్శి జోగ రాంబాబు,మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు, పాయం నరసింహారావు, అక్షర సమిధ వ్యవస్థాపకులు ఊకె కిషోర్ బాబు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సతీష్, పెండకట్ల పాపారావు, పూనెం లక్ష్మయ్య, కోపరేట్ డైరెక్టర్ ఈసం సాంబశివరావు, పెండకట్ల సత్యం,కొమరం నరసింహారావు, గొగ్గెల గాదెరాజు, కొమరం వెంకటకృష్ణ,వినోద్,రమేష్ రామనాథం, మాజీ సర్పంచ్ గలిగె సమ్మక్క,గొగ్గెల లక్ష్మి, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, వివిధ గ్రామాల ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

### ఆదివాసి నాయకులను సన్మానించిన డి.ఎస్.పి, సీఐ

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై లు శ్రీనివాసరెడ్డి, సూర్య, ఏఎంసీ చైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొని పాత బస్టాండ్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించి పక్కనే ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు ఆదివాసి నాయకులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జిఎం కృష్ణయ్య తోపాటు పలువురు పోలీసు సిబ్బంది, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.